ప్రజాశక్తి
సోమవారం 15 మే 2023
5
కర్నూలు



కార్పొరేట్‌కు ధీటుగా
గుండె ఆపరేషన్లు

- రాష్ట్రం నలుమూలల నుంచి రోగులు - ప్రజాశక్తితో జిజిహెచ్ డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ సి.ప్రభాకర్‌రెడ్డి



ప్రజాశక్తి-కర్నూలు జిల్లా పరిషత్

కార్పొరేట్ ఆస్పత్రులకు ధీటుగా కర్నూలు జిజిహెచ్‌లో గుండె ఆపరేషన్లు చేస్తున్నామని జిజిహెచ్ డిప్యూటీ సూపరింటెండెంట్, గుండె, ఊపిరితిత్తుల శస్త్ర చికిత్స విభాగాధిపతి డాక్టర్ సి.ప్రభాకరరెడ్డి తెలిపారు. రాష్ట్రంలోని నలుమూలల నుంచి రోగులు వస్తున్నారని, సేవలు అందిస్తు న్నామని తెలిపారు. ప్రజాశక్తితో ఆయన ముఖాముఖిగా మాట్లాడారు....

ఎండాకాలం గుండె రోగులకు ఏ విధంగా ప్రమాదకరం ?

డాక్టర్ : చాలామంది హార్ట్ ఫెయిల్యూర్‌ను తగ్గించి యూరిన్ వచ్చేందుకు డయూరిటిక్స్ అనే టాబ్లెట్స్ వాడుతుంటారు. అందువల్ల సులభంగా డీహైడ్రేషన్‌కు గురవుతారు. దీనివల్ల రక్తం చిక్కగా అయి, క్లాట్స్ వచ్చే అవకాశం ఉంది. అంతే కాకుండా కాళ్ల వాపులు కూడా వచ్చే అవకాశం ఉంది.

తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఏమిటి?

డాక్టర్ : ఎండా కాలం గుండె జబ్బు రోగులు చాలా జాగ్రత్తలు తీసుకోవాలి. ముఖ్యంగా ఎండలో తిరుగరాదు. నీళ్లు ఎక్కువగా తీసుకుంటూ ఉండాలి. టాబ్లెట్స్ క్రమం తప్పకుండా వేసుకోవాలి. సులభంగా జీర్ణం అయ్యే ఆహార పదార్థాలు తీసుకోవాలి. షుగర్, సాల్ట్ శాతం ఎక్కువగా ఉండే కూల్ డ్రింక్స్ కి బదులుగా మజ్జిగ, కొబ్బరి నీళ్లు తీసుకోవాలి.

ఇప్పటి వరకు ఎన్ని శస్త్ర చికిత్సలు చేశారు?

డాక్టర్ : ఇప్పటి వరకు మొత్తం 600 శస్త్ర చికిత్సలు చేశాం. కర్నూలు వరకు సంబంధించి ఆదోని ప్రాంతం నుంచి గుండె రోగులు ఎక్కువగా వస్తుంటారు. తరువాత అనంతపురం, కడప, నెల్లూరు, గుంటూరు, రాజమండ్రి నుంచి కూడా పెద్దాసుపత్రికి వస్తుంటారు.

కాంప్లికేటెడ్ కేసులు పెద్దాసుపత్రికి ఎలా వస్తున్నాయ్?

డాక్టర్ : చాలాచోట్ల ప్రయివేటు ఆసుపత్రుల్లో కాంప్లికేటెడ్ కేసులు హై రిస్క్ అని వెనక్కి పంపిస్తుంటారు. అటువంటి వారు సలహాలు, సూచనల కోసం సోషల్ మీడియాలో నన్ను సంప్రదించి తమ జబ్బు గురించి చెబుతూ వివరాలు కనుక్కుని పెద్దాసుపత్రికి వస్తుంటారు. ఎక్కువగా బైపాస్ సర్జరీకే వస్తుంటారు. హార్ట్ పంపింగ్ శాతం తగ్గిపోయి, హై రిస్క్ ఉన్నవాళ్లు, కిడ్నీ సమస్యలు ఉన్నవాళ్లు పెద్దాసుపత్రిని నమ్ముకుని మన దగ్గరికే వస్తారు. అటువంటి కేసులను సవాల్‌గా తీసుకుని సాధిస్తున్నాం.

డబుల్ వాల్వ్ రీప్లేస్‌మెంట్ కేసులు ఎన్ని చేశారు?

డాక్టర్ : వాల్వ్ రీప్లేస్‌మెంట్ రోగులు చాలా దూరం నుంచి వస్తుంటారు. ఉక్రెయిన్ యుద్ధం వల్ల వాల్వ్‌లు చాలా ఖరీదు చేస్తున్నాయి కాబట్టి అమౌంట్ సరిపోదని ప్రయివేటు, కార్పొరేట్ వారు చేయడం లేదు. ముఖ్యంగా డబుల్ వాల్వ్ రీప్లేస్‌మెంట్ కేసులు ఇప్పటి వరకు 70 వరకు చేశాం.

చిన్నపిల్లలకు సంబంధించి పరికరాలు ఉన్నాయా?

డాక్టర్ : చిన్న పిల్లలకు సంబంధించి శస్త్ర చికిత్స చేసేందుకు అవసరమైన అన్ని పరికరాలు ఉన్నాయి.

చిన్నకోత ఆపరేషన్‌ల గురించి?

డాక్టర్ : ముఖ్యంగా పెళ్లిగాని యువతులకు చిన్నకోత ఆపరేషన్‌లు చేస్తాం. ప్రయివేటులో దాదాపు 6 లక్షల వరకు ఖర్చవుతుంది. మన దగ్గర లక్ష లోపు అయిపోతుంది. ఒక వారంలో శస్త్ర చికిత్స చేస్తాం. మరుసటి వారంలో డిశ్చార్జి చేస్తాం.

ఆరోగ్యశ్రీ క్రిందనే శస్త్ర చికిత్సలు చేస్తారా?

డాక్టర్ : ఆపరేషన్‌లు ఆరోగ్యశ్రీలోనే ఎందుకు చేస్తామంటే ప్రతి ఆపరేషన్‌కు డిస్పోజబుల్స్‌కే రూ.50,000 ఖర్చు అవుతుంది. వాల్వ్‌లకు రూ.30 వేల నుంచి 40 వేల వరకు అవుతుంది. దీనివల్ల ప్రభుత్వానికి భారం అవుతుంది. అందుకే ఆరోగ్యశ్రీ కింద ఆపరేషన్‌లు చేయగలం.

ముఖ్యమైన ఆపరేషన్‌లు ఏమేం చేశారు?

డాక్టర్ : రాజవిహార్ సెంటర్‌లో లస్సి అమ్ముకునే ఒక పేద వ్యక్తికి హార్ట్ ఫెయిల్యూర్ అయి, పంపింగ్ శాతం 20 కి పడిపోయింది. అపరేషన్ చేస్తుంటే రెండుసార్లు అతను ఫెయిల్యూర్‌లోకి వెళ్తున్నాడు. ఫెయిల్యూర్‌లోకి వెళ్తే ఆపరేషన్ చేయలేము. కానీ అతనికి విజయవంతంగా ఆపరేషన్ చేశాము. ఇదే విధంగా హకీంపేట, నెల్లూరుకు సంబంధించిన రోగులకు కూడా శస్త్ర చికిత్స చేశాం.

కేవలం కర్నూలు ప్రభుత్వాసుపత్రిలోనే గుండె శస్త్ర చికిత్సలు?

డాక్టర్ : రాష్ట్రం మొత్తంలో కర్నూలులోనే గుండె శస్త్ర చికిత్సలు చేస్తున్నాము. మిగిలిన చోట యంత్రాలు, సిబ్బంది కొరత వల్ల ఆపరేషన్‌లు చేయడం లేదు.

వార్డులో వసతులు ఎలా వాన్నాయి?

డాక్టర్ : కార్పొరేట్‌కి ధీటుగా వార్డును అభివృద్ధి చేశారు. చిన్న పిల్లవాని నుంచి పండు ముసలి వారికి శస్త్ర చికిత్స చేసేందుకు అవసరమైన అన్ని పరికరాలు మన దగ్గర ఉన్నాయి. 6 బెడ్ల ఐసియు, 20 బెడ్ల వార్డు, ప్రతి రోగికి, ఇసిజి, ఎకో అన్నీ బెడ్ మీదే రోగికి చేసే విధంగా ఏర్పాట్లు చేశాం. చాలా జాగ్రత్తలు తీసుకుంటున్నాం కాబట్టి ఇన్‌ఫెక్షన్‌లు రావు.



'యువగళం'లో వంద ఘట్టం

- వాలంటీర్లు, కమిటీల కీలక పాత్ర
- వెల్లువెత్తుతున్న అభినందనలు

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రలో సోమవారం వంద రోజుల కీలక ఘట్టం ఆవిష్కృతం కానుంది. దీని వెనక వాలంటీర్లు, కమిటీలు కీలక పాత్ర పోషిస్తున్నాయి. పాద యాత్ర వంద రోజులు పూర్తి చేసుకోనున్న సందర్భంగా ప్రజాశక్తి ప్రత్యేక కథనం...



టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర సోమవారానికి వందో రోజుకు చేరుకోనుంది. జనవరి 27న కుప్పంలో ప్రారంభమైన యాత్ర ఇప్పటివరకు 34 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 1269 కిలోమీటర్లు సాగింది. వంద రోజుల్లో 32 బహిరంగసభలు, వివిధ వర్గాలతో 87 ముఖాముఖి కార్యక్రమాలు, హలో లోకేష్ పేరిట 4 ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. 400రోజుల్లో 4వేల కిలోమీటర్లకు చేరుకోవాలని పాదయాత్ర ప్రారంభించిన లోకేష్ ముందుకు అడుగులువేస్తూ ప్రజల సమస్యలను తెలుసుకుంటున్నారు. ఇందులో వాలంటీర్లు కీలక పాత్ర పోషిస్తున్నారు. తెలుగు నాడు విద్యార్థి సమాఖ్య (టిఎన్ఎస్ఎఫ్), తెలుగు యువత నాయకులు, కార్యకర్తలు వాలంటీర్లుగా సేవలందిస్తున్నారు. రెండు సంఘాల నుంచి దాదాపు వంద మంది యువగళంలో పని చేస్తున్నారు. పాదయాత్రలో ముందు వరుస భద్రత దగ్గర నుంచి తాగునీరు అందించడం వరకూ అన్నింటిలో భాగమవుతున్నారు.

13 కమిటీలతో ముందుకు..

యువగళంలో మొత్తం 13 కమిటీలు పనిచేసు న్నాయి. పాదయాత్ర మెయిన్ కోఆర్డినేటర్‌గా కిలారు రాజేష్, అధికార ప్రతినిధులుగా ఎంఎస్ రాజు, దీపక్ రెడ్డి, భోజన వసతుల కమిటీగా మద్దిపట్ల సూర్యప్రకాష్, లక్ష్మీపతి, వాలంటీర్ కోఆర్డినేషన్ కమిటీగా రవి నాయుడు, ప్రణవ్ గోపాల్, రూట్ కోఆర్డినేషన్ కమిటీగా రవి యాదవ్, అడ్వాన్స్ టీమ్ కమిటీగా డూండీ రాకేష్, నిమ్మగడ్డ చైతన్య, శ్రీరంగం నవీన్ కుమార్, ప్రత్తిపాటి శ్రీనివాస్ వ్యవహరిస్తున్నారు. వసతి ఏర్పాట్ల కమిటీగా జంగాల వెంకటేష్, నారా ప్రశాంత్, లీలా, శ్రీధర్, ఐనంపూడి.రమేష్, యువగళం పిఆర్ టీమ్‌గా మునీంద్ర, కిషోర్, కృష్ణారావు, సోషల్ మీడియా కోఆర్డినేషన్‌గా కౌశిక్, అర్జున్, అలంకరణ కమిటీగా మలిశెట్టి వెంకటేశ్వర్లు, బ్రహ్మం, రూట్ వెరిఫికేషన్ కమిటీగా అమర్నాథ్ రెడ్డి, కస్తూరి కోటేశ్వరరావు, తాగునీటి సదుపాయం కోసం భాస్కర్, వెంకట్ పనిచేస్తున్నారు.

బిజీ బిజీగా పాదయాత్ర షెడ్యూల్..

ఉదయం నుంచి రాత్రి వరకూ యువగళం షెడ్యూల్ చూస్తే ఊపిరి సలపని విధంగా రూపొందించారు. ఉదయం క్యాంప్ సైట్ వద్ద సెల్ఫీ విత్ లోకేష్, తరువాత వివిధ సామాజికవర్గాలు, సంఘాలతో సమావేశాలు, పాదయాత్రలో ముఖాముఖీలు, బహిరంగసభలు, నాయకులతో సమీక్షలు పూర్తి చేస్తున్నారు. షెడ్యూల్‌లో ఏ ఒక్కటీ మిస్ కాకుండా ఓపిక, సహనం, శక్తితో నారా లోకేష్ పూర్తి చేస్తున్న తీరుతో పార్టీ నేతలే ఆశ్చర్యపోతు న్నారు. గరిష్టంగా రోజుకి 20 కిలోమీటర్లు నడిచిన రోజులున్నాయి.

ఉమ్మడి కర్నూలు జిల్లా హైలెట్స్...

యువగళం పాదయాత్ర 70వరోజు నంద్యాల జిల్లా డోన్ నియోజకవర్గం ప్యాపిలిలో 900 కిలోమీటర్ల మైలురాయి చేరుకుంది. ఆదోని సిరిగుప్ప క్రాస్ వద్ద 77వరోజు యువగళం పాదయాత్ర చారిత్రాత్మక 1000 కిలోమీటర్ల మైలురాయి చేరుకుంది. ఎమ్మిగనూరు నియోజకవర్గం గోనేగండ్లలో 86వరోజు యువగళం పాదయాత్ర 1100 కిలోమీటర్లకు, నందికొట్కూరు నియోజకవర్గం అల్లూరులో 1200 కిలోమీటర్ల మైలురాయిని చేరుకుంది.

రాష్ట్ర భవిష్యత్తును కాపాడేందుకే యువగళం

వైసీపీ అరాచక పాలనలో మగ్గిపోతున్న రాష్ట్రాన్ని, యువత భవిష్యత్తును కాపాడేందుకు యువనేత నారా లోకేష్ పాదయాత్ర చేస్తున్నారు. ఇలాంటి కార్యక్రమానికి కోఆర్డినేటర్‌గా బాధ్యతలు నిర్వహించడం నా అదృష్టం. విజయవంతంగా పాదయాత్రను 100రోజులు పూర్తిచేశాం. ప్రజల్లో అద్భుతమైన స్పందన వస్తోంది. మిగిలిన 300రోజులు కూడా పాదయాత్రను ప్రజల ఆశీస్సులతో దిగ్విజయంగా పూర్తిచేస్తాం. పాదయాత్ర ప్రారంభంలో అధికార పార్టీ అనేక ఇబ్బందులు పెట్టింది, అక్రమ కేసులు పెట్టింది. అయినా అడుగు ఆగలేదు..ఇకపైనా ఆగేది లేదు.

రాయలసీమను అభివృద్ధి చేయాలి

- సంతకాల సేకరణకు జీపు జాతా
-జెండా ఊపి ప్రారంభించిన మాజీ మంత్రి మైసూరా రెడ్డి, మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి

ప్రజాశక్తి-కర్నూలు అగ్రికల్చర్



జీపు జాతాను జెండా ఊపి ప్రారంభిస్తున్న మాజీ మంత్రి మైసూరా రెడ్డి

రాయలసీమలో నీళ్ల నిధులు నియామకాల్లో జరుగుతున్న అన్యాయం నానాటికి పెరిగిపోతోందని ఇప్పటికైనా రాయలసీమ అభివృద్ధిపై ఎపి ప్రభుత్వం ఆలోచించాలని రాయలసీమ ప్రజలు ప్రత్యేక రాష్ట్ర వైపు ఆలోచించకుండా న్యాయం చేయాలని మాజీ మంత్రి ఎంవి. మైసూరారెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం ఎస్‌టిబిసి కళాశాల మైదానంలో రాయలసీమ స్టీరింగ్ కమిటీ చైర్మన్ బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో 52 నియోజకవర్గాలలో సంతకాల సేకరణ 52 వాహనాలను కర్నూలులో మాజీ మంత్రి డాక్టర్ మైసూరారెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. మైసూరా రెడ్డి మాట్లాడుతూ మద్రాసు రాష్ట్రం ఉన్నప్పటి నుండి ప్రతిసారి రాయలసీమకు అన్యాయం జరుగుతుందన్నారు. రాయలసీమకు రావాల్సిన నీళు ,,నిధులు నియామకాల్లో చాలా నష్టం జరిగిందన్నారు. రాష్ట్రప్రభుత్వానికి చీమ కుట్టినట్టు కూడా లేదన్నారు. శ్రీశైలం డ్యామ్ నీటిలో అత్యధికంగా తెలంగాణ వాడుకుంటుందని, రాయలసీమ ప్రాజెక్టులలో ఒక్క నీటి చుక్క కూడా నిలిపేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోలేదన్నారు. ప్రతిసారి భిక్షం ఆడిగినట్టు రాయలసీమ ప్రజలు అడుక్కోవాల్సిన పరిస్థితి వచ్చిందని ఇప్పటికైనా నీళ్ల నిధులు నియామకాల్లో సమాన వాటా ఇవ్వాలన్నారు. బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ 7 రోజుల్లో రాయలసీమ జిల్లాల్లోని ప్రతి నియోజకవర్గంలో తిరిగి దాదాపు 7 లక్షల మంది సంతకాలతో రాష్ట్ర ముఖ్యమంత్రికి పంపుతామన్నారు. రాయలసీమ స్టీరిటింగ్ కమిటీ ఆధ్వర్యంలో ఒకపెద్ద చరిత్రను తిరగరాస్తామన్నారు. సంతకాలసేకరణ తరువాత ఛలోఢిల్లీ కార్యక్రమంఉంటుందన్నారు. రాయలసీమకు న్యాయం జరిగేదాకా విడతలవారిగా ఉద్యమం నిర్వహిస్తామన్నారు. జీపుజాత అనంతరం కొండారెడ్డి బురుజువద్ద ప్రజల నుండి సంతకాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో ఇస్మాయిల్ రెడ్డి, ఆమ్‌ఆద్మీ పార్టీ ఇంచార్జ్ బివి.సుబ్బారెడ్డి, రాయలసీమ విద్యార్థి నాయకులు సీమకృష్ణ, రవికుమార్, నవీన్‌కుమార్ పాల్గొన్నారు.

విషయ పరిజ్ఞానానికి వేసవి శిక్షణ

- జిల్లా కేంద్ర గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన తరగతులు

ప్రజాశక్తి- కర్నూలు కార్పొరేషన్

కర్నూలు జిల్లా కేంద్ర గ్రంథాలయంలో నిర్వహించు వేసవి విజ్ఞాన శిక్షణ తరగతుల వల్ల విషయ పరిజ్ఞానం విద్యార్థులలో పెంపొందుతుందని డిప్యూటీ లైబ్రేరియన్ వి. పెద్దక్క తెలిపారు. ఆదివారం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు వేసవి విజ్ఞాన తరగతులు నిర్వహనలలో బాగంగా కర్నూలు జిల్లా గ్రంధాలయ సంస్థ జిల్లా కేంద్ర గ్రంధాలయంలో విద్యార్థులకు పాటలు పాడించడం, మహాభారతం, భాగవతం లోని భక్తి గీతాలు పాడుతూ కథలు,, ఆధ్యాత్మికత తెలియజేస్తు వారి విజ్ఞానానికి, వారి ఆరోగ్యం మంచిగా ఉండడానికి వారి మేధస్సు మంచిగా అభివద్ధి లో కిరావడానికి వి.రంగస్వామిచే , సంగీత టీచర్ బి.మల్లీశ్వరిచే ఘంటశాల పాటలు శ్లోకాలను పాడి విద్యార్థులకు నేర్పారు. ఎ.హన్మంతప్పగారు విద్యార్థులకు భక్తి గీతాలు , శ్లోకాలు పాడుతూ విన్పించారు.. టిడి. హుసేన్ పీరాచే.ఇంగ్లీషుగ్రామర్ గురించి చిన్నారులకు చెప్పారు. ఈకార్యక్రమములు కార్యదర్శి కె ప్రకాష్ అద్యక్షతన డిప్యూటీ లైబ్రేరియన్ విపెద్దక్క నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో గ్రంధాలయాధికారులు గోవిందరెడ్డి, బాషా, ఇతర సిబ్బంది పాఠకులు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డిప్యూటీ లైబ్రేరియన్ వి. పెద్దక్క

మామిడి రైతులను ఆదుకోవాలి

ఎపి రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రామకృష్ణ

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

కర్నూలు జిల్లా మామిడి రైతుల నాదుకోవాలని ఎకరాకు 50 వేలు నష్టపరిహారం ఇవ్వాలని ఎపి రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రామకృష్ణ ఆదివారం ఒక ప్రకటనలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ సంవత్సరం అకాల వర్షాలు గాలి,వానల వల్ల కాయ రాలిపోవడం జీడి తెగులు వల్ల మామిడి రైతులు బాగా నష్టపోయారు. కాల్వబుగ్గ పరిసర ప్రాంతాలలో సుమారు 100 ఎకరాలు మామిడి పంటను సాగు చేశారు. పంట పూత సమయంలో తెగుళ్ల బారినపడి వాటిని కంట్రోల్ చేయడం కోసం రకరకాల పెస్టిసైడ్స్ వాడారని తెలిపారు. పంట చేతికి వచ్చే సమయంలో కాలవర్షాలు గాలివాన భారీ వర్షాలు వల్ల రాలిపోయి రాలిపోయి తీవ్రంగా నష్టపో యారని రామకృష్ణ ఆవేదన వ్యక్తం చేశారు. కౌలు రైతులు ఒక ఎకరాకు రూ.75 వేల ప్రకారం ముందు గా చెల్లించి తీసుకున్నారు. అక్బర్ బాషా అనే రైతు రెండు ఎకరాలకు రూ.50,000 ముందుగా చెల్లించి తీసుకున్నానని రూ.40 వేల పెట్టుబడి ఖర్చు అయిం దన్నారు. ఈ సంవత్సరం తెగుళ్ల అకాల వర్షాలు ఉన్న పంట దెబ్బతిని బాగా నష్టపోతున్నట్టు ఆవేదన వెలిబుచ్చారని తెలిపారు. ప్రభుత్వం స్పందించి ఆర్టికల్చర్ అధికారులు ప్రభుతానికి నివేదిక పంపి మామిడి రైతులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.


తైక్వాండో క్రీడాకారులతో డాక్టర్ శంకర్‌శర్మ

తైక్వాండతో ఆరోగ్యం ఆత్మ రక్షణ

ప్రముఖగ్యాస్ట్రో ఎంట్రాలజిస్టు డాక్టర్ శంకర్‌శర్మ

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

తైక్వాండతో ఆరోగ్యం ఆత్మ రక్షణ ఉంటుందని ప్రముఖ గ్యాస్ట్రో ఎంట్రాలజిస్టు డాక్టర్ శంకర్‌శర్మ తెలిపారు. స్థానిక కొత్త అయ్యప్ప స్వామి టెంపుల్ సమీపంలో ఉయ్యాలవాడ నరసింహారెడ్డి సర్కిల్‌జోలాపురం పోయే రోడ్డు రాయల్ కిడ్స్ టెన్నిస్ అకాడమీలో డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథారిటీ వారి సహకారంతో వేసవి తైక్వాండో శిక్షణ శిబిరానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ శంకర్ శర్మ,రాయల్‌కిడ్స్ టెన్నిస్ అకాడమీలో వేసవి తైక్వాండో శిక్షణ శిబిరం ప్రారంభించారు. డాక్టర్ శంకర్‌శర్మ మాట్లాడుతూ ఆరోగ్యం ఆత్మరక్షణ ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. తల్లిదండ్రులకు మీపిల్లల పట్ల శ్రద్ధ వహించాలన్నారు. ఎండాకాలంలో పిల్లలకు నీడల్లో ఉంచాలని అన్ని క్రీడల్లో ఆడించాలన్నారు. విద్యార్థిని విద్యార్థులకు అరటి పండ్లు బిస్కెట్ ప్యాకెట్లు నీళ్ల బాటిళ్లు మాజాబాటలు అందజేశారు. కర్నూలు నగరంలో ఎన్నోసేవా కార్యక్రమాలు చేపడుతూ ఇలాంటి క్రీడల్లో నావంతు ఎప్పుడు సహాయంచేస్తానని తెలిపారు. విద్యార్థులు క్రీడలు రోజు ఆడన్న వలన చదువుల్లో చక్కగా రాణిస్తారన్నారు. క్రీడల వలన జ్ఞాపకశక్తి బలం ధైర్యం చురుకుదనం బ్లడ్ సర్కులేషన్ మజిల్ ఫిట్నెస్‌గా పెరుగుదల ఉంటుందని తొలిపారు. ఈ కార్యక్రమంలో తైక్వాండో వెంకటేశ్వర్లను బి.వీరేష్‌రావు, బి.నాగరాజ్ కె.వెంకటేష్ వై.శివ, బి.షబ్బీర్ హుస్సేన్ అభినందించారు.

వైసిపి ప్రభుత్వంలోనే నగరాభివృద్ధి : హఫీజ్ ఖాన్

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్ : ముఖ్యమంత్రి వైఎస్. జగన్మోహన్‌రెడ్డితోనే కర్నూలు నగర అభివృద్ధి సాధ్యపడుతుందని కర్నూలు ఎమ్మెల్యే ఎంఏ.హఫీజ్ ఖాన్ అన్నారు. ఆదివారం నగరంలోని 2వవార్డ్, 4సచివాలయం పరిధిలో హైదర్సాగేట్, మాధువవీధిలో కొనసాగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఆయన పలువురు అధికారులు సిబ్బంది వైసిపి నాయకులు, కార్యకర్తలతో కలిసి నిర్వహించారు. గడప గడప కు మన ప్రభుత్వం కార్యక్రమానికి విచ్చేసిన కర్నూలు ఎమ్మెల్యే హాఫిజ్ ఖాన్‌కు వార్డ్ ఇంచార్జి ఫైరోజ్‌కు వార్డ్ నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కర్నూలు ఎమ్మెల్యే హాఫిజ్ ఖాన్ మాట్లాడుతూ... రాజకీయాలకు అతీతంగా బలహీన వర్గాల ప్రజల సంక్షేమం కోసం వైసిపి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. ప్రతి గడపకు వెళ్లి సంక్షేమ పథకాల గురించి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. జగనన్నను ఆశీర్వ దించాలని కోరారు. జగనన్న పరిపాలనలోనే సంక్షేమ పథకాలు అందుతున్నాయని వ్యక్తం చేస్తున్నా రన్నారు. వీధిలో ఉన్న డ్రైనేజీ, మురుగు కాలువల సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి సమస్యలను తీర్చేందుకు మున్సిపాలిటీ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్ర మంలో వార్డ్ ఇంచార్జి జిల్లా వక్ఫ్‌బోర్డు మెంబెర్ ఫైరోజ్, వైసిపి వార్డ్ నాయకులు చాంద్‌బాషా, అనురాధ, మోహన్ కుమార్, హీరాకుమార్, రవి ప్రకాష్, హుస్సేన్, హకీమ్‌భాయ్, సాహెబ్, ఇక్బాల్, షబ్బీర్‌ఖాన్, అస్లాంబాషా, వెంకట్,ఎలక్ట్రికల్ ఎఇ. నాగరాజ్, ఎఇ రసూల్, లైటింగ్ సూపరింటెండెంట్ జగదీష్, ఆర్‌పిలు, సచివాలయం సిబ్బంది, అధికారులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.


ప్రజల సమస్యలను తెలుసుకుంటున్న ఎమ్మెల్యే ఎంఏ.హఫీజ్‌ఖాన్

బాస్కెట్ బాల్‌లో రాణించండి : శ్రీధర్ రెడ్డి

ప్రజాశక్తి-కర్నూల్ స్పోర్ట్స్

ఈనెల 16న నుండి 19వ తేదీ వరకు పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లులో జరగబోయే 6 వ రాష్ట్రస్థాయి యూత్ బాస్కెట్బాల్ పోటీలలో జిల్లా క్రీడాకారులు రాణించాలని న్యాయవాది శ్రీధర్ రెడ్డి అన్నారు. ఆదివారం జిల్లా బాస్కెట్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కర్నూలు అవుట్డోర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన క్రీడా దుస్తుల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా క్రీడాకారులకు క్రీడాదుస్తులు అందజేశారు. ఈ సందర్భంగా శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ క్రీడా నైపుణ్యాలను ప్రదర్శించి రాష్ట్ర పోటీలలో సత్తాచాటలన్నారు. విజయాలతో తిరిగి రావాలన్నారు. గత ఏడాది లాగే ఈ సంవత్సరం కూడా పతకాలతో తిరిగివస్తే నగదు నజరానా అందజేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాస్కెట్ బాల్ సంఘం కార్యదర్శి దాదాబాష, జిల్లా సంఘం సంయుక్త కార్యదర్శి మురళికృష్ణ, శ్రీనివాస్ గౌడ్, సీనియర్ క్రీడాకారులు ప్రతాప్, సురేంద్ర, షాషావలి, గీత పాల్గొన్నారు..



క్రీడా దుస్తులను పంపిణీ చేస్తున్న శ్రీధర్‌రెడ్డి



డాక్టర్ సులోచన ఎమర్జెన్సీ హాస్పిటల్‌ను ప్రారంభిస్తున్న లక్ష్మీనరసింహయాదవ్

డాక్టర్ సులోచన ఎమర్జెన్సీ హోమియో హాస్పిటల్ ప్రారంభం

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

డాక్టర్ సులోచన ఎమర్జెన్సీహోమియో హాస్పిటల్ కర్నూలు బ్రాంచ్‌ను కాంగ్రెస్ నంద్యాల పార్లమెంటు జిల్లా అధ్యక్షులు జె.లక్ష్మీ నరసింహ యాదవ్, లక్కీ టు బ్రదర్ పిజి నరసింహులు యాదవ్ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోజూ రోజుకు జబ్బుల పాలు అవుతున్న వారి సంఖ్య గణనీయంగా పెరిగిపోతోందన్నారు. కార్పొరేట్ వైద్యం పొందినా జబ్బులు మాత్రం తగ్గటం లేదన్నారు. దీర్ఘకాలిక జబ్బులతో సుదీర్ఘంగా బాధపడుతున్న వారందరికీ అత్యాధునిక హోమియో వైద్యం డాక్టర్ సులోచన ఎమర్జెన్సీ హోమియో వైద్యశాల అందిస్తుందని తెలిపారు. ఏ వైద్యానికి తగ్గకపోతే హోమియోపతి వైద్యమే సరణ్యమని కాబట్టి హోమియోపతి హాస్పిటల్స్ మరిన్ని అందుబాటులోకి రావాలని ప్రజలందరి ఆరోగ్యం మెరుగుపడాలని ఆశిస్తున్నానని వారు తెలిపారు. జబ్బులు ముదిరే వరకు ఉండకుండా ఏ జబ్బు వచ్చినా హోమియో వైద్యాన్ని ప్రథమంగా వాడాలని ఎటువంటి సైడ్‌ఎఫెక్ట్స్ ఉండకపోవడం వలన శరీరంలో ఉన్న అవయవాల పనితీరు దీర్ఘకాలంగా కొనసాగుతుందని తద్వారా దీర్ఘకాలిక జబ్బులు రావని ప్రముఖ హోమియో వైద్యులు డాక్టర్ బండారు నాగేశ్వరరావు యాదవ్ , డాక్టర్ ముత్యాల రాగ సులోచన తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, నగర ప్రముఖులు పాల్గొన్నారు.

విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి : పిడిఎస్‌యు

ప్రజాశక్తి- కర్నూలు కలెక్టరేట్

ఎన్నికలు తలపించేలా అడ్మిషన్‌కు అసత్య ప్రచారాలు నిర్వహిస్తున్న కార్పొరేట్ విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలని పిడిఎస్‌యు రాష్ట్ర అధ్యక్షులు ఇ.భూషణం, ప్రధాన కార్యదర్శి కె.భాస్కర్ డిమాండ్ చేశారు. ఆదివారం నగరంలో పిడిఎస్‌యు జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షుడు అఖండ అధ్యక్షత వహించారు. రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఇ. భూషణం, ప్రధాన కార్యదర్శి కె.భాస్కర్ మాట్లాడుతూ విద్యార్థి తల్లిదండ్రుల నుండి ఫీజుల పేరుతో జలగ లాగా పీల్చుకున్న కార్పోరేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పాఠశాల నియంత్రణ , పర్యవేక్షణ కమిషన్ అన్ని కార్పొరేట్ విద్యాసంస్థల్లో తనిఖీలు నిర్వహించాలన్నారు. జగన్ ప్రభుత్వం ఫీజులో రాయితీ ఇవ్వాలని జిఒ నెంబర్ 57ను ప్రవేశపెట్టిన కార్పొరేట్ విద్యాసంస్థలు జగన్ ప్రభుత్వాన్ని లెక్కచేయకుండా ఫీజుల దోపిడీ చేస్తున్నారన్నారు. నారాయణ, చైతన్య, భాష్యం లాంటి విద్యా సంస్థలను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఫీజుల దోపిడీని అరికట్టాలని లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బి.మహేంద్రబాబు, జిల్లా ఉపాధ్యక్షులు రమణ, రామకృష్ణ, నాయకులు నరసింహారెడ్డి, నరేష్, వినోద్, వీరేంద్ర, ప్రసాద్ పాల్గొన్నారు.

కోడుమూరులో మదర్స్ డే వేడుకలు

ప్రజాశక్తి -కోడుమూరు



ఈరోజు కోడుమూరులోని స్నేహ ఉద్ధాశ్రమం , కోడుమూరు అభివృద్ధి ఆధ్వర్యంలో మాతృదేవోభవ పితృదేవోభవ మన భారత సంప్రదాయాలను అనుసరిస్తూ మాతృమూర్తి దినోత్సవాన్ని జరుపుకున్నామన్నారు. ఇందులో వృద్ధాశ్రమ కార్య నిర్వాహకురాలు సుభాషిని , కెడిసి అధ్యక్షులు డాక్టర్ షాకీర్ ,గౌరవ అధ్యక్షులు రాముడుసారు, కృష్ణమూర్తి , ఉపాధ్యక్షులు జయరాం, జాయింట్ సెక్రెటరీ ఉషనప్ప స్వామి, జనరల్ సెక్రెటరీ బి.జయన్న వృద్ధాశ్రమంలో వృద్ధులు అందరూ పాల్గొన్నారు. ఇందులో చాలామంది వక్తలు మదర్స్ డే దిన ఘనతను గురించి చెప్పారు.

వైభవంగా శ్రీ హనుమాన్ జయంతి

ప్రజాశక్తి -కర్నూలు హాస్పిటల్

శ్రీ హనుమాన్ జయంతి వేడుకలు కల్లూరు అర్బన్‌లో శ్రీ పంచముఖి ఆంజనేయ స్వామి దేవాలయంలో ముజఫర్ నగర్ శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో పందిపాడు శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో ఆలయ కమిటీ నిర్వాహకుల ఆధ్వర్యంలో ఆదివారం అత్యంత వైభవంగా నిర్వహించారు. 32వ వార్డు గోవర్ధన్ నగర్ శ్రీపంచముఖి ఆంజనేయ స్వామి దేవాలయంలో హనుమాన్ జయంతిని పురస్కరించుకొని శ్రీ హనుమాన్ సువర్చల సతీ సమేత స్వామివారి కల్యాణాన్ని చిలుకూరు పాపయ్యశెట్టి మనుమడు చిలుకూరు సత్య వీరప్రతాప్ వారి సోదరుల సహకారంతో ఘనంగా నిర్వహించారు. స్వామి వారికి విశేష పూజలు, కైంకర్యాలు చేసి హనుమత్ వ్రతం నిర్వహించారు. మధ్యాహ్నం భక్తులకు తీర్థ ప్రసాదఅన్నదాన వితరణ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం సాయంత్రం మేళాతాళాలతో భక్తిశ్రద్ధలతో స్వామివార్లకు గ్రామోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.


పెట్రోల్ బంకు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ఎర్రకోట

నూతన పెట్రోల్ బంక్ ప్రారంభం

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

ఎమ్మిగనూరు పట్టణంలోని కమిటీ రోడ్డు బాబు ఫంక్షన్ హాల్ పక్కన నూతనంగా ఏర్పాటు చేసిన మేదర్ రామలింగప్ప నూతన హెచ్.పి పెట్రోల్ బంకును ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డి ఆదివారం ప్రారంభిం చారు. పట్టణంలో వ్యాపార అభివృద్ధి శరవేగంగా చెందుతుందని ఇది శుభ పరిణామం అన్నారు. ఈ కార్యక్రమ ంలో వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, కౌన్సిలర్లు, ఇన్‌ఛార్జ్‌లు తదితరులు పాల్గొన్నారు.

గుర్తు తెలియని శవం లభ్యం

ప్రజాశక్తి - నందవరం


గుర్తు తెలియని శవం

మండలం పరిధిలోని నాగలదిన్నే గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న బ్రిడ్జ్ కింద గుర్తు తెలియని మగ శవం లభ్యమైనది. మృతుని వయస్సు సుమారు 25 నుండి 30 సంవత్సరాలు ఉందని, కుడి చేతికి ఆరెంజ్ కలర్ బ్యాండేజి ఉండి, దానికి జై బజరంగీ అని, మరియు కుడి చేతికి ఎర్ర దారం, గొంతులో ఎర్రదారం ఉండి ఆంజనేయ స్వామి బిల్ల, రెండు పొరల ఎర్రటి మొలత్రాడు ఉందని పోలీసులు తెలిపారు. శవం మొఖంపై దెబ్బలు తగిలిన ఆనవాళ్లు కనిపిస్తున్నాయి. ప్రమాదవశాత్తు పడిపోయాడా లేక ఎవరైనా కొట్టారని అనే వివరాలు తెలియాల్సి ఉంది. శవము గురించి వివరాలు తెలిసిన వారు ఎమ్మిగనూరు రూరల్ సీఐ మోహన్ కుమార్ రెడ్డి సెల్ 9121101146, నందవరం ఎస్ఐ మహేష్ కుమార్ సెల్ 9121101150 సంప్రదిచాలన్నారు.


మొదటి బహుమతి అందజేస్తున్న యువ నాయకులు, ఉప్పలపాట్టి అర్జున్

విజేతగా ఉరుకుంద జట్టు

ప్రజాశక్తి - కోసిగి రూరల్

మండల పరిధిలోని కోల్‌మాన్ పేట గ్రామంలో సమ్మర్ క్రికెట్ టౌర్నమెంట్ నిర్వహించారు. ఆదివారం ఫైనల్ మ్యాచ్ కోల్ మాన్ పేట, ఉరుకుంద జట్లు హోరాహోరీగా జరిగింది. కోల్ మాన్ పేట జట్టుపై ఉరుకుంద జట్టు విజయం సాధించింది. అనంతరం గెలుపొందిన ఉరుకుంద జట్టుకు మొదటి బహుమతి గ్రామానికి చెందిన యువ నాయకులు ఉప్పలపాటి అర్జున్ 30000 రూపాయలు నగదు అందజేశారు. రెండవ బహుమతి గెలుచుకున్న కోల్ మాన్ పేట జట్టుకు గ్రామానికి చెందిన యువ నాయకులు వలకదేన్ని కృష్ణ 20 వేల రూపాయలు నగదు అందజేశారు. అనంతరం బహుమతులు ప్రధానం చేసిన నాయకులకు ఆర్గనైజర్లు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో క్రికెట్ టీం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

ట్రాన్స్ ఫార్మర్ నిర్మాణానికి పనులు

ప్రజాశక్తి - పెద్దకడుబూరు


పనులు చేస్తున్న దృశ్యం

మండల పరిధిలోని కల్లుకుంట గ్రామంలో హరిచంద్రప్ప కాలనీ వెనుకల లక్ష్మమ్మ దేవాలయం వద్ద నూతన ట్రాన్స్ఫార్మర్ నిర్మాణం కోసం పనులు చేపట్టారు. ఆదివారం నాడు ఏఈ ఆధ్వర్యంలో లైన్మెన్ వీరేష్ చెట్లు నరకడం కొమ్మలు కొట్టడం ముమ్మ రంగా సాగుతున్నాయని తెలిపారు. లక్ష్మమ్మ దేవాలయం దగ్గర ఉంటున్న కాలనీవాసులకు కరెంట్ అంతరాయం ఉంటుందని ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 6:30 గంటల వరకు అంతరాయం ఏర్పడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పింజా రి శాషావలి చిలకల డోనా లక్ష్మన్న, కటిక మమ్మద్, రంగాపురం నరసిం హులు, గువ్వల లింగన్న, తదితరులు పాల్గొన్నారు.

హనుమాన్ జయంతి వేడుకల్లో.. టిడిపి నేతలు

ప్రజాశక్తి - ఆదోని

పట్టణంలో హనుమాన్ జయంతి వేడుకలకు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఇంచార్జ్ గుడిసె కృష్ణమ్మ, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ మదిరే భాస్కర్ రెడ్డి హాజరయ్యారు. శనివారం అనంత మంగళ ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. నాయి బ్రాహ్మణ సంఘం పట్టణ అధ్యక్షుడు ఈరన్న, కార్యదర్శి వడ్డెమాన్ ఈరన్న, సన్నగుండ్ల నాగరాజు , కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో గుడిసె కృష్ణమ్మ, మధిరె భాస్కర్ రెడ్డి, బసాపురం రామస్వామి, గుడిసె శ్రీరాములు, మురళిని శాలువాలతో సత్కరించారు.



బిల్లులు రాక..

ఆగిన అభివృద్ధి


ఆగిపోయిన రోడ్డు నిర్మాణం

ప్రజాశక్తి - ఆదోని

ఆదోని పట్టణంలో అభివృద్ధి పనులకు నిధుల జాప్యం ఎఫెక్ట్ చూపింది. మున్సిపాలిటీ పరిధిలో కాంట్రాక్టర్లకు చెల్లించాల్సిన బిల్లులు నిలిచిపోవడంతో అభివద్ధి పనులు చేసేందుకు కాంట్రాక్టర్లు సాహసించని పరిస్థితి నెలకొంది. 14, 15వ ఫైనాన్స్ కింద సుమారు రూ.26 కోట్లు వ్యయం గల అభివృద్ధి పనులు జరగాల్సి ఉంది. పనులు చేపట్టేందుకు ఆన్లైన్‌లో టెండర్లు పిలిచిన పనులు నిర్వహించేం దుకు కాంట్రాక్టర్లు మొగ్గు చూపకపోవ డంతో అధికారులు తలలు పట్టుకుం టున్నారు. జనరల్ ఫండ్ కింద వచ్చే నిధులు ద్వారా అరాకొరగా పనులు జరుగు తున్నాయి. పట్టణంలోనే క్రాంతి నగర్ ఎక్స్టెన్షన్ రాజసాభ నగర్, అమరావతి నగర్, విజయభాస్కర్ రెడ్డి నగర్, రాయ నగర్, పర్వతాపురం, శుక్రవారం పేట, వాల్మీకి నగర్, కోట వీరభద్ర స్వామి ఆలయ సమీపంలో సిమెంట్ రోడ్లు, డ్రైనేజీ పనులు జరగాల్సి ఉంది. ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపి నెలలు గడిచిన ఆమోదం కాకపోవడంతో పనులు చేపట్టలేని పరిస్థితి దాపరిచిం దని పలువురు కాంట్రాక్టర్లు చెబుతు న్నారు.

పనిచేసిన బిల్లులు రాని పరిస్థితి

ఆదోని పట్టణంలో సిమెంట్ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనులు చేపట్టే నెలలు గడిచిన బిల్లులు కాకపోవడంతో


ప్రారంభించని రోడ్డు నిర్మాణం

అప్పుల పాలయ్యామంటూ కాంట్రాక్టర్లు వాపోతున్నారు. ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి చొరవతో పనులు చేసిన ఇంతవరకు బిల్లులు కాకపోవడం వల్ల వడ్డీలు పెరిగి ఆర్థికంగా నష్టపోతు న్నామని ఆవేదన చెందుతున్నారు. సుమారుగా రూ. ఐదు కోట్ల పైగానే పెండింగ్ బిల్లులు రావాల్సి ఉందని చెబుతున్నారు.

రోడ్డు వేయడం మరిచారు..

పట్టణంలోనే రాజా సాహెబ్ నగర్ లో రోడ్డు మురుగు కాలువల నిర్మాణం కోసం రూ. 20 లక్షలు మంజూరు అయ్యాయి. ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి గత ఏడాది క్రితం పూజలు చేసి పనులు ప్రారంభించారు. కాలువలు నిర్మించి రోడ్డు వేయకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని ఆ కాలనీ వాసులు చెబుతున్నారు. మురుగు కాలువలపై అక్కడక్కడ కల్వర్టులు నిర్మించడం వల్ల ఇళ్ల వద్దకు స్కూటర్లు వెళ్లలేని పరిస్థితి నెలకొంది. రాత్రి వేళల్లో బైకులు, ఇతర వాహనాలు రోడ్డుపైన వదలాల్సి వస్తోంది. రోడ్డు వేయాలని కాంట్రాక్టర్‌ను అడిగితే బిల్లు రాలేదని, వచ్చిన తర్వాతే రోడ్డు వేస్తానని చెబుతున్నారని స్థానికులు వాపోతున్నారు.

రికార్డు చేయని అధికారులు

టెండర్‌లో వర్కులు పొంది పనులు చేసిన రికార్డు చేయకుండా ఇంజనీ రింగ్ అధికారులు సతాయిస్తున్నారని పలువురు కాంట్రాక్టర్లు చెబుతున్నారు. బిల్లులు ప్రభుత్వం ఎప్పుడైనా విడుదల చేస్తుందన్న నమ్మకం తమకు ఉందని, చేసిన పని వివరాలు ఆన్లైన్లో చేర్పిస్తే సరిపోతుందని అడిగిన పెడచెవిన పెడుతున్నారని వాపోతున్నారు. స్వయాన ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి కలగజేసుకొని, చేసిన పనులకు సంబంధించిన వాటిని రికార్డు చేయాలని ఆదేశించిన అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారు. ఓవైపు బిల్లులు ఆగిపోయి, మరోవైపు చేసిన పని రికార్డు కాక తాము మానసిక ఆందోళన గురికావాల్సి వస్తుందని కాంట్రాక్టర్లు ఆందోళన చెందుతు న్నారు. అధికారులు నిర్లక్ష్యం విడి జరిగిన పని వివరాలను రికార్డు చేయాలని కోరుతున్నారు. శివారు ప్రాంతాల అభివృద్ధికి చర్యలు తీసుకో వాలని పురవాసులు కోరుతున్నారు.

వివరాలు ఎప్పటికప్పుడు నమోదు



ఆదోని పట్టణంలోని కాంట్రాక్టర్లు చేసిన రోడ్డు, డ్రైనేజీ నిర్మాణం పనులను ఎప్పటికప్పుడు మెజర్మెంట్ చేయించి ఆన్లైన్లో వివరాలు పొందుప రుస్తున్నాము. వరుస క్రమంలో బిల్లు మొత్తం కాంట్రాక్టర్లకు చెల్లింపు జరుగు తోంది. ఇంజనీరింగ్ అధికారు లను అప్రమత్తం చేసి ఇప్పటికి రికార్డు చేయ ని పనులకు మెజర్మెంట్ చేయించి బిల్లు లు మంజూరు అయ్యేలా చూస్తాము.

- రఘునాథ్ రెడ్డి మున్సిపల్ కమిషనర్

100 మంది వైసిపి నుండి టిడిపిలో చేరిక

- టిడిపితోనే అభివృద్ధి సాధ్యం- మాజీ ఎమ్మెల్యే బివి

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు


మాజీ ఎమ్మెల్యే బివి సమక్షంలో టిడిపిలో చేరుతున్న నేతలు

టిడిపితోనే అభివృద్ధి సాధ్యమని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి చేస్తున్నారు. ఆదివారం మాజీ ఎమ్మెల్యే బివి నివాసం వద్ద గోనెగండ్ల మండలంలోని ఒంటెడుదిన్నె గ్రామానికి చెందిన వైసిపి నాయకులు బోయ సురేష్, చిన్న నక్కయ్య, రామాంజినేయులు, కుమార్, బోయ తిరుమలేష్, మాదిగ సురేష్, యువరాజు, లక్ష్మన్న, బాలు, మంజు, పేతురు, శాంరాజు, నాగేంద్ర, అభి, మినల్గా, దేవరాజ్, ఏసు, అనిల్, రవి, ఎబ్బి, రంగయ్య వారి అనుచరులు సుమారు 100 మంది చేరారు. ఒంటెడుదిన్నె గ్రామ టిడిపి నాయకుల ఆధ్వర్యంలో టిడిపి పార్టీలోకి చేరినారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. టిడిపి నాయకులు మునీరుద్దీన్ పరమార్శి ంచిన ఎమ్మెల్యే బీవీ పట్టణానికి చెందిన సీనియర్ మైనారిటీ నాయకులు మునీరుద్దీన్ అనారోగ్యంతో బాధపడు తున్నందు వలన మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బివి జయ నాగేశ్వరరెడ్డి పరామర్శిం చారు. పట్టణంలోని వారి స్వగృహానికి వెళ్లి మునీరుద్దీన్ ని పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితి గురించి కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకొని ఒక వైద్యునిగా తగిన సలహాలు సూచనలు ఇచ్చారు.

అటకెక్కిన పారిశుధ్యం

ప్రజాశక్తి - హాలహర్వి



గ్రామాల్లో పారిశుధ్య పనులు అటకెక్కాయి. అధికారులు, ఆరోగ్య సిబ్బంది. గ్రామాల గురించి పట్టించుకోవడం లేదని ప్రజలు విమర్శిస్తున్నారు. గ్రామాల్లో ఎటు చూసిన మురికి నీరు రోడ్లపై ప్రవహిస్తున్నాయి. రోడ్లపై, ఇళ్ల పక్క నిల్వ ఉండడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నా నిత్రవట్టి గ్రామాల్లో పారిశుధ్యం లోపంవల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులకు తెలిపిన పట్టించుకోవడం లేదని వాపోతున్నారు. ఎస్సీ కాలనీ, బీసీ కాలనీలో రోడ్లపై గ్రామంలో ఏ కాలనీకి వెళ్లిన ఇదే దుస్థితి కనిపి స్తుందని, పారిశుద్ధ్యం పనులు చేపట్టా లని పలు మార్లు అధికారులకు చెప్పిన పటించుకోవడం లేదని వాపోతు న్నారు. ఇప్పటికైన అధికారులు స్పందించి, నిత్రవట్టి, గ్రామంలో పారిశు ధ్యం నివారణ చర్యలు చెపట్టాలని ప్రజలు కోరుతున్నారు.


రోడ్డుపై ఆగిన నీరు

పారిశుధ్యం పనులు చెబడుతాం

- ఇఒఆర్‌డి మల్లికార్జున

నిత్రవట్టి గ్రామాల్లో పారిశుద్ధ్యం పనులు నిర్వహిస్తాం. మండలంలోని ప్రతి గ్రామంలో పరిసరాలు పరిశుత్రపై ప్రజలకు అవగాహన కల్పిస్తు న్నాం. నిత్రవట్టి గ్రామాల్లో సీసీ రోడ్లు, డ్రైనేజి కాలువలు నిర్మాణ కోసం నిధులు మంజూరుకు జిల్లా అధికా రులకు ప్రతి పాదనలు పంపించాం. నిధులు మంజూరైతే సీసీ రోడ్లు, డ్రైనేజీ కాలువలు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటాం.

హెచ్‌ఎం చేయూత

ప్రజాశక్తి -పెద్దకడబూరు


ఆర్థిక సాయం చేస్తున్న హెచ్‌ఎం

పెద్దకడబూరు గ్రామానికి చెందిన నాగరాజు కూతురు లేఖన అకాల మరణం చెందారు. విషయం తెలుసుకున్న పెద్దకడబూరు జెడ్పి హై స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు రామ్మూర్తి ఆదివారం మృతురాలి ఇంటికి వెళ్లి సభ్యులకు ఓదార్చి ధైర్యం చెప్పారు. లేఖన 2021-2022 విద్యా సంవత్సరంలో పెద్దకడబూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో టెన్త్ పూర్తి చేసింది. తన పూర్వ విద్యార్థిని లేఖన మృతి దురదృష్టకరమని హెచ్‌ఎం అన్నారు. అనంతరం మృతురాలి తల్లికి రూ. 10,500 ఆర్థిక సాయం అందజే శారు. కార్యక్రమంలో సిఆర్‌పి లక్ష్మన్న, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

కన్నడ ప్రజల తీర్పు హర్షణీయం

- మాల మహానాడు

ప్రజాశక్తి - హొళగుంద


మాట్లాడుతున్న నాయకులు

కన్నడ ప్రజల తీర్పు హర్షణీయం అని మాల మహానాడు జిల్లా అధ్యక్షులు మహానంది పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని హెబ్బటం గ్రామంలో ఓ సమావేశం లో ఆయన మాట్లాడారు. కర్ణాటక రాష్ట్రంలో 224 సీట్లకు గాను 136 కాంగ్రెస్ గెలుచు కోవడం, వాటిలో 14 సీట్లు మాలల గెలవడం సంతోషకరమని అన్నారు. బిజెపి మతోన్మాద పార్టీకి దళితులు వ్యతిరేకంగా ఓటు వేశారని ఆయన అన్నారు. పేదలకు అన్యాయం చేస్తూ మతం ముసుగులో రాజకీయాలు చేసిన బిజెపికి కర్ణాటక ప్రజలు తగిన గుణపాఠం చెప్పారని ఆయన అన్నారు. దళితుల కోసం ఏ ఒక్క సంక్షేమ పథకాన్ని ప్రవేశ పెట్టుకోకుండా దళితుల పట్ల వివేక్షతను పాటిస్తున్న ఈ బిజెపి ప్రభుత్వానికి దళితులు వ్యతిరేకంగా పోరాటం చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వన్నూర్, వీరభద్ర, భరత్, వెంకట్రాముడు, గ్రామ పెద్ద నరసప్ప, శివరామప్ప, లింగప్ప, శేఖర్, సవరప్ప, తదితరులు పాల్గొన్నారు.

అధికారం టిడిపిదే : కోట్ల

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు


కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డిని సన్మానించిన కురువలు

రాష్ట్రంలో ఎన్నికలు ఎప్పుడు వచ్చినా అధికారం టిడిపి దేనని మాజీ కేంద్ర మంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఆదివారం స్థానిక కోట్ల క్యాంపు కార్యాలయము నందు కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కురువ సాధికార కమిటీ సభ్యులు అడ్వకేట్ కే.టి. మల్లికార్జునతో పాటు కురువలు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కోట్ల మాట్లాడుతూ జగన్ రాక్షస పాలనకు చరమగీతం పాడేందుకు ఎన్నికలు ఎప్పుడు వస్తాయా అని రాష్ట్ర ప్రజలు ఎదురు చూస్తున్నారని, అరాచక, రాచరిక పాలనకు రోజులు దగ్గర పడ్డాయన్నారు. నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రకు వస్తున్న ప్రజాదరణను చూసి ఓర్వలేక వైసీపీ నేతలలో వణుకు పుట్టడంతో టిడిపి నేతలపై అవాకులు చవాకులు విసురుతూ ప్రజల దృష్టిని మరల్చేం దుకు అధికార పార్టీ ప్రజా ప్రతినిధులు యత్నిస్తున్నారని ఆరోపించారు. చంద్రబాబు విజన్ ఉన్న నాయకుడని, జగన్ రీజన్ లేని నాయకుడని చంద్రబాబు హాయంలో పథకాలన్నీ సంక్షేమంగా ఉంటే జగన్ సర్కారులో పథకాలన్నీ సంక్షోభంగామారాయని ఆవేదన చెందారు. చంద్రబాబు పర్యటనలకు వస్తున్న ప్రభంజనాన్నిచూసి తట్టుకోలేని సీఎం జగన్ బ్రిటిష్ కాలం నాటి చీకటి జీవోలను తెరపైకి తెచ్చి జీవో నెంబర్ 1ను విడుదల చేసి ప్రతిపక్షాల గొంతు నొక్కేందుకు యత్నించారని చివరకు గౌరవ హైకోర్టు జీవోను కొట్టివేయడంతో రాష్ట్రంలో రాజారెడ్డి రాజ్యాంగం ఓడిపోయి ప్రజాస్వామ్యమే గెలిచిందన్నారు. ఉన్నత న్యాయస్థానాలు జగన్ పాలనపై వందలసార్లు మెట్టికాయలు వేసిన సర్కారుకు సిగ్గు రావడం లేదన్నారు. ఒక్క ఛాన్స్ పేరుతో జగన్‌కు అధికారం కట్టబెట్టినందుకు ప్రజలు పశ్చాతాపం పడుతున్నారన్నారు. ఇటీవల కురిసిన అకాల వర్షాలతో దెబ్బతిన్న రైతన్నలను ఆదుకునేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. రైతుల కోసం చంద్రబాబు పోరుబాట పట్టడంతో "సర్కారు"లో కదలిక వచ్చిందని పేర్కొన్నారు. రైతు బాగుంటేనే దేశం బాగుంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు ఆరవీటి సుధాకర్ శెట్టి, సింగిల్ విండో మాజీ చైర్మన్ మల్కాపురం నాగిరెడ్డి, కదిరికోట ఆదెన్న, మాజీ జిల్లా వక్ఫ్ బోర్డు డైరెక్టర్ జి. అల్తాఫ్, టిడిపి కురువ సాధికారిక కమిటీ సభ్యులు అడ్వకేట్ కేటి మల్లికార్జున, ఆం.ప్ర.రాష్ట్ర ఉప్పర (సగర) ఫెడరేషన్ మాజీ డైరెక్టర్ ఉప్పర ఆంజనేయులు, ఎమ్మిగనూరు మండలం మాజీ ఆత్మ చైర్మన్ కందనాతి శ్రీనివాసులు, మాసు మాన్ దొడ్డి శ్రీనివాసులు, రుద్రాక్షల రంగన్న, కురువ బంట్రోతు మల్లేష్, కురువ అంజినయ్య, కురువ జొల్లి క్యాతూరు, కురువ కొత్తిలి వీరేష్, కడివెళ్ళ బడేసాబ్ తది తరులు పాల్గొన్నారు.

వైభవంగా అభయ ఆంజనేయుడి రథోత్సవం

ప్రజాశక్తి - ఆదోని

పట్టణంలోని అంబేద్కర్ నగర్‌లో వెలిసిన శ్రీఅభయ ఆంజనేయ స్వామి రథోత్స వం ఆదివారం ఘనంగా జరిగింది. వేడుకకు మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు హాజరై స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ మర్యాదలతో కాలనీవాసులు ఆయనకు స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా నిర్వాహ కులు మాట్లాడారు. స్వామి వారికి జలాభిషేకం, కుంకుమార్చన, పుష్పల ంకరణ తదితర ప్రత్యేక పూజలు నిర్వహించామన్నారు. మధ్యాహ్నం అన్నదానం నిర్వహించామన్నారు. సాయంత్రం కాలనీలోని దేవాలయ పరిసరాలలో భక్తులు పాల్గొని పూజలు నిర్వహించారు. భక్తుల సమూహం మధ్యలో రథోత్సవం జరిగింది ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. **దేవనకొండ :** హనుమాన్ జయంతిని పురస్కరించుకొని మండల పరిధిలోని పి కోటకొండ గ్రామంలో భక్త యోగాంజనేయ స్వామి ఆలయ వ్యవస్థాపకులు యోగేశ్వరరావు ఆధ్వర్య ంలో వేడుకలు ఆదివారం వైభవంగా జరిగాయి. ఉత్సవాల్లో భాగంగా ఆలయంలో స్వామివారికి అభిషేకాలు, మంగళ హారతులు, రథోత్సవానికి ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారి రథోత్సవాన్ని ప్రధాన వీధుల గుండా డప్పు వాయిద్యాల నడుమ ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. **చిప్పగిరి:** మండల పరిధిలోని నేమకల్లు గ్రామంలో గ్రామ పెద్దలు, ప్రజలు ఆధ్వర్యంలో ఆదివారం హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంజనేయ స్వామి దేవాల యంను విద్యుత్ దీపాలతో అలంకరిం చారు. ఉదయం నుంచే పెద్ద ఎత్తున మహిళలు ఆంజనేయ స్వామి దేవాల యమునకు వచ్చి కాయ కర్పూరంతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయం దగ్గర భక్తులకు గ్రామ ప్రజలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం సాయంత్రమున ఆంజనేయ స్వామి ప్రతిమను పల్లకిలో అధిష్టించి పురవీధుల గుండా మేళ తాళాలతో ఊరేగింపు కార్యక్రమం నిర్వహిం చారు. గ్రామ సర్పంచ్ ప్రేమ్ కుమార్, విద్యా కమిటీ చైర్మన్ అశోక్ గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.


వేడుకలకు హాజరైన మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు


రథోత్సవంకు పూజలు చేస్తున్న దృశ్యం




మురికి కుంట వద్ద ఎమ్మెల్యేకు సమస్యను చూపుతున్న ప్రజలు (ఫైల్)

‘యువగళం’లో వంద ఘట్టం

- వాలంటీర్లు, కమిటీల కీలక పాత్ర
- వెల్లువెత్తుతున్న అభినందనలు



ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రలో సోమవారం వంద రోజుల కీలక ఘట్టం ఆవిష్కృతం కానుంది. దీని వెనక వాలంటీర్లు, కమిటీలు కీలక పాత్ర పోషిస్తున్నాయి. పాదయాత్ర వంద రోజులు పూర్తి చేసుకోనున్న సందర్భంగా ప్రజాశక్తి ప్రత్యేక కథనం...

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర సోమవారానికి వందో రోజుకు చేరుకోనుంది. జనవరి 27న కుప్పంలో ప్రారంభమైన యాత్ర ఇప్పటివరకు 34 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 1269 కిలోమీటర్లు సాగింది. వంద రోజుల్లో 32 బహిరంగసభలు, వివిధ వర్గాలతో 87 ముఖాముఖి కార్యక్రమాలు, హలో లోకేష్ పేరిట 4 ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. 400రోజుల్లో 4వేల కిలోమీటర్లకు చేరుకోవాలని పాదయాత్ర ప్రారంభించిన లోకేష్ ముందుకు అడుగులువేస్తూ ప్రజల సమస్యలను తెలుసుకుంటున్నారు. ఇందులో వాలంటీర్లు కీలక పాత్ర పోషిస్తున్నారు. తెలుగు నాడు విద్యార్థి సమాఖ్య (టిఎన్ఎస్ఎఫ్), తెలుగు యువత నాయకులు, కార్యకర్తలు వాలంటీర్లుగా సేవలందిస్తున్నారు. రెండు సంఘాల నుంచి దాదాపు వంద మంది యువగళంలో పని చేస్తున్నారు. పాదయాత్రలో ముందు వరుస భద్రత దగ్గర నుంచి తాగునీరు అందించడం వరకూ అన్నింటిలో భాగమవుతున్నారు.

13 కమిటీలతో ముందుకు..

యువగళంలో మొత్తం 13 కమిటీలు పనిచేస్తున్నాయి. పాదయాత్ర మెయిన్ కోఆర్డినేటర్‌గా కిలారు రాజేష్, అధికార ప్రతినిధులుగా ఎంఎస్ రాజు, దీపక్ రెడ్డి, భోజన వసతుల కమిటీగా మద్దిపట్ల సూర్యప్రకాష్, లక్ష్మీపతి, వాలంటీర్ కోఆర్డినేషన్ కమిటీగా రవి నాయుడు, ప్రణవ్ గోపాల్, రూట్ కోఆర్డినేషన్ కమిటీగా రవి యాదవ్, అడ్వాన్స్ టీమ్ కమిటీగా డూండీ రాకేష్, నిమ్మగడ్డ చైతన్య, శ్రీరంగం నవీన్ కుమార్, ప్రత్తిపాటి శ్రీనివాస్ వ్యవహరిస్తున్నారు. వసతి ఏర్పాట్ల కమిటీగా జంగాల వెంకటేష్, నారా ప్రశాంత్, లీలా, శ్రీధర్, ఐనంపూడి.రమేష్, యువగళం పిఆర్ టీమ్‌గా మునీంద్ర, కిషోర్, కృష్ణారావు, సోషల్ మీడియా కోఆర్డినేషన్‌గా కౌశిక్, అర్జున్, అలంకరణ కమిటీగా మలిశెట్టి వెంకటేశ్వర్లు, బ్రహ్మం, రూట్ వెరిఫికేషన్ కమిటీగా అమర్నాథ్ రెడ్డి, కస్తూరి కోటేశ్వరరావు, తాగునీటి సదుపాయం కోసం భాస్కర్, వెంకట్ పనిచేస్తున్నారు.

బిజీ బిజీగా పాదయాత్ర షెడ్యూల్..

ఉదయం నుంచి రాత్రి వరకూ యువగళం షెడ్యూల్ చూస్తే ఊపిరి సలపని విధంగా రూపొందించారు. ఉదయం క్యాంప్ సైట్ వద్ద సెల్ఫీ విత్ లోకేష్, తరువాత వివిధ సామాజికవర్గాలు, సంఘాలతో సమావేశాలు, పాదయాత్రలో ముఖాముఖీలు, బహిరంగసభలు, నాయకులతో సమీక్షలు పూర్తి చేస్తున్నారు. షెడ్యూల్‌లో ఏ ఒక్కటీ మిస్ కాకుండా ఓపిక, సహనం, శక్తితో నారా లోకేష్ పూర్తి చేస్తున్న తీరుతో పార్టీ నేతలే ఆశ్చర్యపోతున్నారు. గరిష్టంగా రోజుకి 20 కిలోమీటర్లు నడిచిన రోజులున్నాయి.

ఉమ్మడి కర్నూలు జిల్లా హైలెట్స్...

యువగళం పాదయాత్ర 70వరోజు నంద్యాల జిల్లా డోన్ నియోజకవర్గం ప్యాపిలిలో 900 కిలోమీటర్ల మైలురాయి చేరుకుంది. ఆదోని సిరిగుప్ప క్రాస్ వద్ద 77వరోజు యువగళం పాదయాత్ర చారిత్రాత్మక 1000 కిలోమీటర్ల మైలురాయి చేరుకుంది. ఎమ్మిగనూరు నియోజకవర్గం గోనేగండ్లలో 86వరోజు యువగళం పాదయాత్ర 1100 కిలోమీటర్లకు, నందికొట్కూరు నియోజకవర్గం అల్లూరులో 1200 కిలోమీటర్ల మైలురాయిని చేరుకుంది.

లోకేష్ వెంటే రాష్ట్ర యువత



జగన్ పాలనలో రాష్ట్ర యువత తీవ్ర అన్యాయానికి గురయ్యారు. ఉద్యోగాల భర్తీ, జాబ్ కేలెండర్ పేరుతో జగన్ యువతను మోసం చేశారు. రాష్ట్రంలోని యువత జగన్‌ను నమ్మే పరిస్థితి లేదు. లోకేష్ వెంటే రాష్ట్రంలోని యువత ఉంటారు. అందుకే చాలా మంది లోకేష్‌తో కలిసి నడుస్తున్నారు. తెలుగు యువత వాలంటీర్లుగా సేవలందిస్తున్నారు.

- రవి నాయుడు, తెలుగుయువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి.

రాష్ట్ర భవిష్యత్తును కాపాడేందుకే యువగళం



వైసీపీ అరాచక పాలనలో మగ్గిపోతున్న రాష్ట్రాన్ని, యువత భవిష్యత్తును కాపాడేందుకు యువనేత నారా లోకేష్ పాదయాత్ర చేస్తున్నారు. ఇలాంటి కార్యక్రమానికి కోఆర్డినేటర్‌గా బాధ్యతలు నిర్వహించడం నా అదృష్టం. విజయవంతంగా పాదయాత్రను 100రోజులు పూర్తిచేశాం. ప్రజల్లో అద్భుతమైన స్పందన వస్తోంది. మిగిలిన 300రోజులు కూడా పాదయాత్రను ప్రజల ఆశీస్సులతో దిగ్విజయంగా పూర్తిచేస్తాం. పాదయాత్ర ప్రారంభంలో అధికార పార్టీ అనేక ఇబ్బందులు పెట్టింది, అక్రమ కేసులు పెట్టింది. అయినా అడుగు ఆగలేదు..ఇకపైనా ఆగేది లేదు.

- కిలారు రాజేష్, యువగళం కోఆర్డినేటర్.

యువనేత వెంటే చివరి వరకూ



భావితరాల భవిష్యత్తు కోసం నారా లోకేష్ చేపట్టిన పాదయాత్రలో విద్యార్థులంతా చివరి వరకూ నిలుస్తారు. జగన్ పాలనలో విద్యా వ్యవస్థ సర్వనాశనం అయింది. విద్యార్థులపై ఫీజులు పెనుభారంగా మారాయి. విద్యార్థులను, వారి భవిష్యత్తును కాపాడేందుకు చేస్తున్న యువగళంలో విద్యార్థులు వాలంటీర్లుగా భాగస్వామ్యం కావడం అదృష్టంగా భావిస్తున్నాం. ఈ వంద రోజుల లాగే మిగిలిన రోజులను రోజులను కూడా విజయవంతంగా పూర్తి చేస్తాం.

- ప్రణవ్ గోపాల్, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు.

ఎమ్మెల్యే ఆదేశాలు బేఖాతరు..

- నాడు ఆదేశించినా నేటికీ పరిష్కారం కాని సమస్య
- సమస్యలు బోలెడు... పరిష్కారం సున్నా..

ప్రజాశక్తి - కొత్తపల్లి

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రజలు విన్నవిస్తున్న సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదు. స్వయంగా ఎమ్మెల్యే ఆదేశించినా అధికారులు పరిష్కరించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. కొత్తపల్లి మండల కేంద్రంలో నెలకొన్న మురుగునీటి సమస్యను పరిష్కరించాలని నందికొట్కూరు ఎమ్మెల్యే ఆదేశించినా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించి ఆదేశాలను తుంగలో తొక్కుతున్నారు.

నందికొట్కూరు నియోజకవర్గంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే తోగురు ఆర్థర్ కొత్తపల్లి మండల కేంద్రంలో గతేడాది డిసెంబర్ 27, 28వ తేదిన పర్యటించారు. గడపగడపకు తిరుగుతున్న ఎమ్మెల్యేకు బిసి కాలనీ, తెలుగు పేట, పశువుల వాగు కాలనీలో నివసించే ప్రజలు ప్రధాన రహదారులపై ఉన్న మురికి నీటి సమస్యను పరిష్కరించాలని విన్నవించారు. స్పందించిన ఎమ్మెల్యే వెంటనే సంబంధిత అధికారులను పిలిచి సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. అయితే ఎమ్మెల్యే ఆదేశాలు ఏ అధికారి కూడా పట్టించుకోవడం లేదు. నేటికీ కాలనీవాసులు మురికి కుంటలు, వాటి నుంచి వచ్చే దుర్వాసన, మురికికుంటలపై వాలిన దోమల మధ్య జీవనం చేస్తున్నారు. మండల కేంద్రంలోనే ఇలాంటి దుర్భర పరిస్థితి నెలకొంటే మరి గ్రామాల పరిస్థితి ఏ విధంగా ఉందో ఇట్టే అర్థమవుతుంది. ఒకవైపు రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ప్రవేశపెట్టి ఎక్కడా సమస్యలు లేకుండా చూడాలన్న సంకల్పానికి సంబంధిత అధికారులు తూట్లు పొడుస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యం కారణంగా సమస్యలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్న చందంగా పేరుకుపోతున్నాయి. మళ్లీ నేడు కొత్తపల్లి మండలంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే నిర్వహించనున్నారు. ఈ సారైనా కొత్తపల్లి మండలంలో నెలకొన్న సమస్యలు పరిష్కారానికి నోచుకునేలా ఎమ్మెల్యే అధికారులపై చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.


మాట్లాడుతున్న జిల్లా ప్రధాన కార్యదర్శి జె.సుధాకర్

సిపిఎస్ రద్దుపై ప్రభుత్వ వైఖరి తెలపాలి

- ఆగస్టు 12న 24 గంటల నిరాహార దీక్ష : యుటిఎఫ్

ప్రజాశక్తి - నంద్యాల

సిపిఎస్‌ను రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని ప్రవేశపెట్టాలని ఉద్యోగ, ఉపాధ్యాయులు ఉద్యమాలు చేస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడం దారుణమని, ఇప్పటికైనా స్పష్టమైన వైఖరిని తెలపాలని, లేనిపక్షంలో ఆగస్ట్ 12న యుటిఎఫ్ అధ్వర్యంలో తాలూకా, జిల్లా స్థాయిలో 24 గంటల నిరాహారదీక్ష చేపట్టనున్నట్లు రాష్ట కార్యదర్శి ఎన్.నాగమణి తెలిపారు. ఆదివారం నంద్యాలలోని యుటిఎఫ్ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం జిల్లా అధ్యక్షులు పివి ప్రసాద్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఎన్.నాగమణి, పివి ప్రసాద్‌లు మాట్లాడారు. మాట తప్పను, మడమ తిప్పనని ప్రకటించుకునే సిఎం జగన్మోహన్ రెడ్డి సిపిఎస్ రద్దు విషయంలో మాట తప్పి, మడమ తిప్పి హామీ అమలు నుండి పారిపోయారని ఎద్దేవా చేశారు. సిపిఎస్ రద్దుపై హామీలు ఇవ్వని అనేక రాష్ట్రాలు రద్దు చేస్తుంటే హామీ ఇచ్చిన ఎపి ప్రభుత్వం మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నదని దుయ్యబట్టారు. గౌరవ అధ్యక్షులు ఎస్.జాకీర్ హుస్సేన్ మాట్లాడుతూ పాత పెన్షన్ విధానంలోకి వెళ్తే ఎన్ఎస్ఇఎల్‌లోని సొమ్ము తిరిగి రాదని కేంద్ర ప్రభుత్వం చెప్పడం సరికాదన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి జె.సుధాకర్ మాట్లాడుతూ 2013లో పార్లమెంటులో చట్టం అయిన పిఎఫ్ఆర్డిఎను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సిపిఎస్ రద్దయ్యే వరకు , పాత పెన్షన్ విధానం అమలయ్యే వరకు తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం, మిగతా రాజకీయ పార్టీలన్నీ సిపిఎస్ రద్దుపై తక్షణమే తమ వైఖరిని ప్రకటించాలని డిమాండ్ చేశారు. జిల్లా సహ అధ్యక్షులు ఎం.సత్య ప్రకాష్ మాట్లాడుతూ సిపిఎస్ రద్దు కోసం యుటిఎఫ్ అధ్వర్యంలో ఆగస్ట్ 12న 24 గంటల పాటు నిరాహార దీక్ష చేస్తున్నామని అప్పటికి ప్రభుత్వం స్పందిచకపోతే సెప్టెంబర్ 1న ఉద్యమ కార్యాచరణ ప్రకటిస్తామని తెలిపారు. సమావేశంలో యుటిఎఫ్ జిల్లా ఆర్థిక కార్యదర్శి ఎస్.బాబా ఫక్రుద్దీన్, జిల్లా కార్యదర్శులు ఎస్.షమీమ్ బాను, సంధ్య జ్యోతి, వివి రామ్ మోహన్, పిసిహెచ్ బాలస్వామి, కె.రామ కృష్ణుడు తదితరులు పాల్గొన్నారు.

నల్లమల అడవుల్లో ఉత్సాహంగా..

- లోకేష్‌ను కలిసిన సేవ్ ద టైగర్ ప్రతినిధులు
- వెలుగోడులో వెల్లువెత్తిన జనం

ప్రజాశక్తి-వెలుగోడు

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర 99వరోజు శ్రీశైలం నియోజకవర్గంలో వెలుగోడు అటవీ ప్రాంతంలో ఉత్సాహంగా సాగింది. పాదయాత్ర దారిలో యువనేత వివిధ వర్గాల ప్రజలు సంఘీభావం తెలిపారు. ఆదివారం సాయంత్రం వెలుగోడులో యువనేత పాదయాత్రకు జనం వెల్లువెత్తారు. లోకేష్‌ని చూసేందుకు, కలిసి సమస్యలు చెప్పుకునేందుకు భారీగా ప్రజలు రోడ్ల పైకి వచ్చారు. వెలుగోడు ప్రజలు భవనాల పైకి ఎక్కి లోకేష్ కి అభివాదం చెప్పారు. లోకేష్ ని కలిసి తమ సమస్యలు చెప్పుకునేందుకు మహిళలు, రైతులు, యువత, వద్దులు పోటీపడ్డారు. టిడిపి అధికారంలోకి రాగానే స్థానికంగా ప్రజలు ఎదుర్కుంటున్న సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఉదయం కొత్తరామాపురం గ్రామస్తులు లోకేష్ ను కలిసి తాము ఎదుర్కొంటున్న సమస్యలపై వినతిపత్రం సమర్పించారు. దాదాపు 5 కిలోమీటర్ల మేరకు అటవీ ప్రాంతంలో లోకేష్ పాదయాత్ర కొనసాగించారు. వెలుగోడు అటవీ ప్రాంతంలో పాదయాత్ర చేస్తున్న సమయంలో నల్లకాల్వలో మాజీముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డికి లోకేష్ నివాళులర్పించారు. అనంతరం సేవ్ ద టైగర్ క్యాంపెయిన్ ప్రతినిధులు ఇమ్రాన్ సిద్ధిఖీ, సీనియర్ జర్నలిస్టు పులిపాక బాలు యువనేతను మర్యాదపూర్వకంగా కలుసుకుని పులుల సంరక్షణ, పర్యావరణ పరిరక్షణకు చేపట్టాల్సిన చర్యలపై చర్చించారు. అటవీ ప్రాంతంలో పాదయాత్ర సమయంలో తెలుగుగంగ కాల్వను యువనేత సందర్శించారు. అనంతరం వెలుగోడు శివార్లలో ఫారెస్టు కార్యాలయం వద్ద భవన నిర్మాణ కార్మికులతో సమావేశమై వారి సాధకబాధకాలు విన్నారు. మధ్యాహ్నం భోజన విరామానంతరం వెలుగోడు మీదుగా పాదయాత్ర బోయరేవులకు చేరుకుంది. పాదయాత్ర దారిలో బెస్తలు, బుడగ జంగాలు, ఎస్సీలు, వికలాంగులు యువనేతను కలిసి తమ సమస్యలను విన్నవించారు. 99వరోజు 16.2 కిలో మీటర్ల మేర పాదయాత్ర కొనసాగింది. ఇప్పటివరకు యువనేత లోకేష్ 1268.9 కిలోమీటర్లు పాదయాత్ర చేశారు. పాదయాత్రలో మాజీ మంత్రి ఎన్.అమరనాథ్‌రెడ్డి, ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి, శ్రీశైలం నియోజకవర్గ ఇంఛార్జి బుడ్డా రాజశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.


యువగళం పాదయాత్రలో నారా లోకేష్

నువ్వు పిల్లకాల్వ అయినా తవ్వావా జగన్..?

తెలుగుగంగ ప్రాజెక్టును సందర్శించిన యువనేత లోకేష్ ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు. “రాయలసీమ ప్రజలకు సాగునీరు, చెన్నయ్ వాసుకు తాగునీరు అందించాలన్న విశాల దృక్పథంతో మా తాత ఎన్టీఆర్ కట్టిన తెలుగుగంగ ప్రాజెక్టు (వెలుగోడు బ్యాలన్సింగ్ రిజర్వాయర్) ఇది. దీనిద్వారా రాయలసీమలోని 1.75లక్షల ఎకరాలకు సాగునీరు అందడమేగాక చెన్నయ్ వాసుల దాహార్తి తీరుతోంది. అధికారంలోకి వచ్చినప్పటినుంచి దోచుకోవడం, దాచుకోవడమే తప్ప రాయలసీమ ప్రజలకోసం ఒక్క పిల్లకాల్వ అయినా నిర్మించావా జగన్మోహన్ రెడ్డీ” అంటూ చురకలు వేశారు.

అప్పుల బాధతో రైతు ఆత్మహత్య


కొండ రాజయ్య (ఫైల్)

ప్రజాశక్తి - ప్యాపిలి : ప్యాపిలి మండలం పెద్దపాయ గ్రామానికి చెందిన రైతు కొండ రాజయ్య(52) అప్పుల బాధ తాళలేక ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఆదివారం చోటు చేసుకుంది. పోలీసులు, గ్రామస్తులు తెలిపిన వివరాల మేరకు... కొండ రాజయ్యకు ఎకరా పొలం ఉంది. గత మూడు సంవత్సరాలు ఎకరా పొలంలో సాగు చేసిన వేరుశెనగ పంట దిగుబడి రాకపోవడంతో తీవ్రంగా నష్టపోయాడు. పంట సాగు కోసం చేసిన అప్పులు మొత్తం రూ. 10 లక్షలకు చేరుకుంది. అప్పులు ఇచ్చిన వారు తిరిగి చెల్లించాలని ఒత్తిడి చేయడంతో దిక్కుతోచక మనస్థాపానికి గురయ్యాడు. ఆదివారం ఊరి చివర ఉన్న డంపింగ్ యార్డ్ షెడ్డు వద్దకు వెళ్లి ఎవరు లేని సమయంలో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. రైతుకు భార్య భాగ్యమ్మ, ముగ్గురు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. విషయం తెలిసిన పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం డోన్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేశారు.

వార్డుల్లో కమిషనర్ పర్యటన

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్ : నంద్యాల పట్టణంలోని పలు వార్డుల్లో మునిసిపల్ కమిషనర్ సి. రవిచంద్ర రెడ్డి ఆదివారం ఉదయం పర్యటించారు. డ్రెయినేజీలను పరిశీలించి శానిటేషన్ సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. అనంతరం శ్రీనివాస సెంటర్ మెయిన్ రోడ్ డి-సిల్టిన్ పనులను, బాల్కొండ హాల్, పబ్లిక్ టాయిలెట్స్, గుడిపాటి గడ్డ, ములన్‌పేటలో శానిటేషన్, డ్రెయినేజీ క్లీనింగ్ పనులను పరిశీలించారు. మునిసిపల్ హెల్త్ ఆఫీసర్ అంకిరెడ్డి, శానిటరీ ఇన్స్పెక్టర్, శానిటరీ మేస్త్రీలు, వార్డు సెక్రటరిలు పాల్గొన్నారు.

అమ్మ ప్రేమకు సాటి ఏదీ లేదు

ప్రజాశక్తి - కొత్తపల్లి : సమాజంలో అమ్మ ప్రేమకు సాటి ఏదీ లేదని గ్రంథాలయ అధికారి కౌసల్య తెలిపారు. ఆదివారం మండల కేంద్రమైన కొత్తపల్లిలో ఉన్న గ్రంథాలయంలో మాతృ దినోత్సవం వేడుకలు జరిపారు. ముందుగా మదర్ థెరిసా చిత్రపటానికి పలువురు పూలమాలలు వేశారు. .

గంట ముందూ ఆన్‌లైన్‌లో ఆర్జిత సేవల టికెట్లు

ప్రజాశక్తి - శ్రీశైలం

ఈ నెల 1వ తేదీ నుండి అన్ని ఆర్జిత సేవలు, స్పర్శ దర్శనం టికెట్లు ఆన్లైన్‌లోనే పొందే అవకాశాన్ని దేవస్థానం కల్పించిందని, మే మాసానికి సంబంధించిన టికెట్లు అన్నీ ఏప్రిల్ 25వ తేదీ నుండి ఆన్లైన్లో ఉంచామని, ఇప్పటికే దేవస్థానం వెబ్సైట్ ద్వారా భక్తులు ఆన్లైన్లో టికెట్లను పొందుతున్నారని దేవస్థానం కార్యనిర్వాహణాధికారి లవన్న అన్నారు. భక్తుల కోరిక మేరకు ఆదివారం పలు రకాల ఆర్జిత సేవలు, స్పర్శ దర్శనం కార్యక్రమాలన్నీ ప్రారంభం కంటే ముందుగా ఒక గంట ముందు వరకు కూడా ఆన్లైన్లో టికెట్లు పొందేందుకు ఏర్పాటు చేశామన్నారు. స్వామివారి గర్భాలయ అభిషేకం టికెట్లు, స్పర్శ దర్శనం టికెట్లు మినహా మిగిలిన అన్ని ఆర్జిత సేవ టికెట్లను ఒక గంట ముందు కూడా ఆన్లైన్లో పొందే అవకాశాన్ని కల్పించినట్లు చెప్పారు.

విహారయాత్రలో విషాదం

- అవుకు రిజర్వాయర్‌లో బోటు బోల్తా - ముగ్గురు మృతి
- కానిస్టేబుల్ కుటుంబంలో తీవ్ర విషాదం

ప్రజాశక్తి - అవుకు

విహారయాత్ర విషాదం మిగిల్చింది. టూరిజం బోటు నిర్వహణలో నిర్లక్ష్యం మూడు నిండు ప్రాణాలను బలితీసుకుంది. వేసవి సెలవుల్లో సంతోషంగా గడుపుదామని కుటుంబం, బంధువులతో గడుపుదామని వెళ్లిన వారికి అవుకు రిజర్వాయర్‌లోని టూరిజం బోటు యమపాశమైంది. బాధిత కుటుంబసభ్యుల వివరాల ప్రకారం..... కోవెలకుంట్ల పోలీస్ కానిస్టేబుల్ దూదేకుల రసూల్ కుటుంబ సభ్యులతో కలిసి అవుకు రిజర్వాయర్‌లో జలవిహారం చేసేందుకు వచ్చారు. అవుకుపోలీస్ స్టేషన్‌లో గతంలో రసూల్ కానిస్టేబుల్‌గా పనిచేశారు. వేసవి సెలవులు కావడంతో బంధువులతో కలిసి వచ్చారు. అవుకు సాయిబాబా ఆలయంలో తొలుత పూజలు చేసి అక్కడి నుండి రిజర్వాయర్ వద్దకు చేరుకున్నారు. రిజర్వాయర్‌లో జలవిహారం చేసేందుకు బోట్ ఎక్కారు. రిజర్వాయర్‌లో సగం దూరానికి వెళ్లేసరికి బోటు లోపలికి నీళు రావడం గమనించారు. బోటు డ్రైవర్‌కు తెలిపినా నిర్లక్ష్యంగా వ్యవహరించాడు. బోటు లోనికి నీరు ఎక్కువగా రావడంతో డ్రైవరు నీళ్లలోకి దూకాడు. అందులో ఉన్న వారంతా భయభ్రాంతులకు గురయ్యారు. వెంటనే బోటు బోల్తా పడటంతో అందరూ నీళ్లలో పడిపోయారు. వారిని రక్షించేందుకు రసూల్ కొందరిని బోల్తా పడిన బోటు పైకి ఎక్కించాడు. అక్కడుండి గట్టిగా కేకలు వేస్తున్నా బోటింగ్ సిబ్బంది ఎవరు కూడా రాలేదు. బోటింగ్ చేసే సమయంలో వారికి లైఫ్ జాకెట్లను కూడా ఇవ్వలేదు. రిజర్వాయర్ వద్ద ఉన్న కొంతమంది స్థానికులు గమనించి నీళ్లలో పడిపోయిన వారిని కాపాడేందుకు ప్రయత్నించారు. మొత్తం 14 మంది కుటుంబ సభ్యుల్లోని 13 మందిని రక్షించి బయటికి తీసుకు రాగలిగారు. కానిస్టేబుల్ కుమార్తె సాజిత (20), ఆయన అన్న కుమార్తె ఆసియాబి (23)కళ్ళ ముందరే నీటిలో మునిగి పోయారు. వారిని రక్షించేందుకు కొందరు ప్రయత్నించగా అన్న కూతురు ఆసియాబిని బయటికి లాగారు. అప్పటికే ఆమె మృతి చెందిందని 108 సిబ్బంది తెలిపారు. సాజిత ఎంత వెతికినా కనిపించకపోవడంతో అధికారులు గజఈతగాళ్లకు సమాచారం అందించారు. నీటిలోంచి బయటికి తీసిన వారిలో చిన్నారులు చెస్విక్, హనీ, సోదరుని భార్య నూర్జహాన్ అపస్మారక స్థితిలో ఉండటం గమనించి పరిస్థితి విషమించడంతో ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో కోలుకోలేక నూర్జహాన్ (33) మతి చెందింది.

హెడ్ కానిస్టేబుల్ రసూల్ అన్న దస్తగిరి తమ్ముడు బషీర్‌బాష కుటుంబంలోని ఒక్కో కుటుంబానికి చెందిన ఒకరు మృతి చెందారు. వారి కుటుంబాల్లో విషాదఛాయలు అలుముకున్నాయి. సాజిత అనే అమ్మాయి ఈ మధ్యనే నీట్ పరీక్ష రాసింది. ఈ పరీక్షలో 510 మార్కులు వచ్చే అవకాశం ఉందని తల్లి డి.మహేశ్వరి బోరున విలపించారు. రసూల్ అన్న దస్తగిరి కూతురు ఆసియాబి అగ్రికల్చర్ బిఎస్‌సి చదువుతోందని ఇద్దరు కూడా చదువుల్లో ఉన్నతంగా రాణించి కుటుంబానికి తోడు నీడగా ఉంటారన్న తమ ఆశలు అడియాశలయ్యాయని కుటుంబ సభ్యులు విలపించారు. బషీర్‌బాష నూర్జహాన్ దంపతులు ఇద్దరూ ప్రభుత్వ టీచర్లు కావటం నూర్జహాన్ నీటిలో మునిగిపోయి ఇద్దరు పిల్లలు చనిపోయిన సంఘటనను తలుచుకొని ఆమె అపస్మారక స్థితిలోకి వెళ్లింది. ప్రభుత్వాసుపత్రిలో కోలుకోలేక మరణించడంతో ఆ మూడు కుటుంబాల్లో తీవ్ర విషాదం నెలకొంది. ఈ ఘటనకు రిజర్వాయర్ టూరిజం శాఖ నిర్లక్ష్య వైఖరి స్పష్టంగా కనిపిస్తోంది. ఎక్కడ కూడా టూరిజం వాళ్లు నియమ నిబంధనలు పాటించకుండా ఇష్టానుసారంగా బోట్లను నడిపి మా కుటుంబంలో ముగ్గురుని బలి తీసుకున్నారని కుటుంబ సభ్యులు డి.మహేశ్వరి ఆవేదన వ్యక్తం చేశారు. అవుకు ఎస్ఐ జగదీశ్వర్ రెడ్డి తన సిబ్బందితో కలిసి గల్లంతైన సాజిత కోసం ఎంత వెతికినా ఫలితం లేకపోవడంతో సాయంత్రం ఎపిఎన్‌డిఆర్ఎఫ్ బందాలు రిజర్వాయర్ వద్దకు చేరుకున్నాయి. ఈ ఘటనకు బాధ్యులైన వారిని కఠినంగా శిక్షించి మా కుటుంబానికి న్యాయం చేయాలని రసూల్ కుటుంబ సభ్యులు కోరారు. అవుకు ఎంపిపి చల్లా రాజశేఖర్ రెడ్డి, వైసిపి యువ నాయకులు చల్లా విగ్నేశ్వర్ రెడ్డి, మాజీ ఉపసర్పంచి దుగ్గిరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి, వైసిపి నాయకులు జయ చంద్ర రెడ్డి, పోతిరెడ్డి శ్రీనివాసరెడ్డి లు రిజర్వాయర్ వద్ద చేరుకొని రిజర్వాయర్‌లో చిక్కుకున్న వారిని బయటికి తీయించారు.

ఘటనాస్థలాన్ని సందర్శించిన ఎస్‌పి : అవుకు రిజర్వాయర్ లో పడవ బోల్తా పడి ముగ్గురు మతి చెందిన విషయం తెలిసిన వెంటనే జిల్లా ఎస్‌పి కె.రఘువీర్ రెడ్డి, డోన్ ఆర్‌డిఒ వెంకటరెడ్డి, డోన్ డిఎస్‌పి శ్రీనివాస్‌రెడ్డి, కోవెలకుంట్ల సిఐ ఆదినారాయణరెడ్డి, బనగాన పల్లె ఇన్‌ఛార్జి సిఐ ప్రియతమ రెడ్డి ఘటనకు సంబంధించి వివరాలను తెలుసుకున్నారు. ఘటన జరిగిన తీరుపై పూర్తి నివేదిక పంపాలని ఎస్‌పి డిఎస్‌పి, ఇతర అధికారులను ఆదేశించారు.

మృతుల కుటుంబాలకు కాటసాని ఓబుల్ రెడ్డి పరామర్శ

బనగానపల్లె : అవుకు రిజర్వాయర్ తిమ్మరాజు జలాశయంలో బోటు బోల్తా పడి మృతి చెందిన మృతుల కుటుంబాలను ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి తనయుడు వైసిపి యువ నాయకులు కాటసాని ఓబుల్ రెడ్డి పరామర్శించారు. ఆదివారం పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలలో కోవెలకుంట్ల పోలీస్ స్టేషన్ స్పెషల్ బ్రాంచి కానిస్టేబుల్ రసూల్ కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి పోస్ట్‌మార్టం రూములో దూదేకుల ఆసియా భాను, దూదేకుల నూర్జహాన్ మృతదేహాలకు ఆయన నివాళులర్పించారు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.


ఆసియాబి మృతదేహం వద్ద రోధిస్తున్న కుటుంబ సభ్యులు


ఘటనా స్థలం వద్ద వివరాలు తెలుసుకుంటున్న జిల్లా ఎస్‌పి

ప్రమాదానికి కారణమైన బోటు



ప్రమాదానికి గురైన బోటు టూరిజం శాఖది కాదు

- పర్యాటక అధికారి సత్యనారాయణ

నంద్యాల కలెక్టరేట్ : అవుకు జలాశయంలో ప్రమాదానికి గురైన బోటు ఎపి టూరిజం శాఖధి కాదని పర్యాటక అధికారి సత్యనారాయణ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అవుకు జలాశయంలో ప్రమాదవశాత్తు పడవ బోల్తా పడి 12 మంది గల్లంతయ్యారని, సంబంధిత బోటు ప్రైవేట్ వ్యక్తులు నిర్వహిస్తున్నారని, టూరిజం శాఖ వారిది కాదన్నారు. జలాశయంలో బోటు నడిపేందుకు ప్రైవేటు వ్యక్తులకు లీజుకు ఇచ్చామన్నారు. ప్రైవేట్ వ్యక్తులు నిర్వహిస్తున్న బోటు రెన్యువల్సుకు సంబంధించి ఎలాంటి అనుమతులు రాలేదని ఆయన స్పష్టం చేశారు. రెన్యువల్ కాకపోయినా బోటు నడిపి ప్రమాదానికి గురైందన్నారు. కాకినాడకు చెందిన ఎపి మెరైన్ బోర్డు అధికారులు బోటుని తనిఖీ చేశారని, అనుమతిస్తూ లైసెన్స్, రెన్యువల్స్ మంజూరు చేయాల్సి ఉందన్నారు. ప్రతి సంవత్సరం బోటు రెన్యువల్‌కు సంబంధించి అనుమతులు మంజూరు చేయాల్సి ఉంటుందన్నారు. అవుకు జలాశయంలో ప్రమాదానికి గురైన బోటు ఎపి టూరిజం కాదని పేర్కొన్నారు.

రాయలసీమ హక్కుల కోసం సంతకాల సేకరణ

ప్రజాశక్తి - నంద్యాల

రాయలసీమ హక్కులను కాపాడుకునేందుకు గ్రామాల్లో సంతకాల సేకరణ ముమ్మరంగా జరుగుతుందని రాయలసీమ స్టీరింగ్ కమిటీ జిల్లా నాయకులు యం.వి. రమణారెడ్డి తెలిపారు. ఆదివారం నంద్యాల మండలం పోలూరు, మునగాల, రాయమాలుపురం గ్రామాల్లో సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయలసీమ కరువుకు కారణాలు వివరిస్తూ నీళ్లు, నిధులు, నియామకాల కోసం మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో రాయలసీమ స్టీరింగ్ కమిటీ ఉద్యమం చేస్తుందని, అందులో భాగంగానే సంతకాల సేకరించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు అందజేయనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో మునగాల మాజీ సర్పంచ్ తూము విశ్వనాథ్ రెడ్డి, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

ఉన్నతి లేని ప్రమోషన్లు మాకొద్దు : ఎస్‌టియు

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

ఉన్నతి లేని ప్రమోషన్లు వద్దని, శాస్త్రీయ పద్ధతిలో ప్రమోషన్లు జరగాలని ఎస్‌టియు జిల్లా అధ్యక్షులు అజాం బేగ్, రాష్ట్ర సహ అధ్యక్షుడు చంద్రశేఖర్‌లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక ఎస్‌టియు జిల్లా కార్యాలయంలో జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో వారు మాట్లాడారు.



పౌష్టికాహారాన్ని పంపిణీ చేస్తున్న జాన ప్రభాకర్

సేవలోనే ఆత్మ సంతృప్తి

ప్రజాశక్తి - డోన్

సేవ చేయడంలోనే నిజమైన ఆత్మ సంతృప్తి ఉంటుందని ప్రార్థన సమయం నిర్వాహకులు జాన ప్రభాకర్ అన్నారు. ఆదివారం డోన్ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రార్థన సమయం ద్వారా రోగులకు, బాలింతలకు, గర్భవతులకు రొట్టె, పప్పు, గుడ్డు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఆదివారం దాతల సహాయ సహకారాలతో పౌష్టికాహారం పంపిణీ నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమానికి దాతలు సహాయ సహకారాలు అందిస్తే మరింత ముందుకు వెళ్లడానికి వీలుంటుందని కోరారు.



తల్లులను సన్మానిస్తున్న హోసన్నా వృద్ధాశ్రమ నిర్వాహకులు జాన ప్రభాకర్

తల్లిని పిల్లలు గౌరవించాలి

ప్రజాశక్తి - డోన్

ప్రతి తల్లిని పిల్లలు బాధ్యతగా గౌరవించాలని హొసన్నా వృద్ధాశ్రమ నిర్వాహకులు జాన.ప్రభాకర్ పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోని వైఎస్ నగర్‌లో ఉన్న హొసన్న వీద్ధాశ్రమంలో మదర్స్ డే సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వృద్ధాప్యంలో తల్లిని పిల్లలు సరిగ్గా చూసుకోలేక వృద్ధాశ్రమాలలో చేరుస్తుండడం బాధాకరమన్నారు. అనంతరం వృద్ధాశ్రమంలో ఉండే తల్లులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వృద్ధాశ్రమ సూపర్వైజర్ భారతి, వృద్ధులు పాల్గొన్నారు.

టిడిపి నాయకుడు మృతి

ప్రజాశక్తి - డోన్

డోన్ మండలం కొత్తకోట గ్రామానికి చెందిన టిడిపి నాయకులు దేవప్ప ఆదివారం మృతి చెందారు. విషయం తెలిసిన టిడిపి రాష్ట్ర కార్యదర్శి వలసల రామకృష్ణ, నియోజకవర్గ యువ నాయకులు ధర్మవరం గౌతమ్ రెడ్డి, మండల అధ్యక్షులు సలీంద్ర శ్రీనివాసులు యాదవ్‌లు కొత్తకోట గ్రామానికి చేరుకుని దేవప్ప భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగఢా సానుభూతి తెలిపారు.



నివాళ్లులర్పిస్తున్న నాయకులు

ఘనంగా హనుమాన్ జయంతి

- పాల్గొన్న ఎమ్మెల్యే, ప్రముఖులు

ప్రజాశక్తి - బనగానపల్లె

బనగానపల్లె పట్టణంలో, మండలంలో హనుమాన్ జయంతి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని పలుకూరు ఆంజనేయ స్వామి దేవస్థానంలో వైసిపి రాష్ట్ర కార్యదర్శి గుండం శేషి రెడ్డి హనుమాన్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ వేడుకల్లో చౌడం శ్రీనివాసులు యాదవ్, కె.వెంకటేశ్వర్లు యాదవ్, వడ్డే వెంకటేష్, దీరాల వెంకటస్వామి తెలుగు వెంకట గురువయ్య పాల్గొన్నారు. **బనగానపల్లె రూరల్ :** రవ్వలకొండ సమీపంలో ఉన్న బాల ఆంజనేయ స్వామి, కొండపేట ఆంజనేయస్వామి, పట్టణంలోని ఆంజనేయ స్వామి దేవాలయాలలో హనుమాన్ జయంతిని ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని ఆలయంలో దేవస్థానం చైర్మన్ గాదంశెట్టి వేణుగోపాల్ ఆధ్వర్యంలో జయంతి వేడుకలను నిర్వహించారు. అలాగే వైసిపి నియోజకవర్గ నాయకులు కాటసాని ప్రసాద్ రెడ్డి దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాటసాని ప్రసాద్ రెడ్డి సొంత ఖర్చులతో 5 వేల మందికి ఉచిత అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. నూకల విజయుడు, నల్లగట్ల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

బేతంచర్ల : బేతంచర్ల పట్టణం, మండలంలోని ఆయా గ్రామాల్లో హనుమాన్ జయంతి నిర్వహించారు. బేతంచెర్లలో కమిటీ సభ్యులు గౌరు హుస్సేన్ రెడ్డి, చంద్రమౌళీశ్వర రెడ్డి ఆధ్వర్యంలో శోభాయాత్రను నిర్వహించారు. **కొలిమిగుండ్ల :** మండలంలోని మీర్జాపురం గ్రామంలో సర్పంచుల సంఘం అధ్యక్షుడు లాయర్ మహేశ్వర్ రెడ్డి ఆహ్వానం మేరకు హనుమాన్ జయంతి వేడుకల్లో జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డితో పాటు వైసిపి రాష్ట్ర కార్యదర్శి గుండం శేషిరెడ్డిలు పాల్గొని బాల ఆంజనేయస్వామికి వారు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారిని లాయర్ మహేశ్వర్ రెడ్డి, మండల కన్వీనర్ అంబటి గురువిరెడ్డి శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో వీఆర్వో ప్రసాద్ రెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, వడ్డే వెంకటేష్, తెలుగు వెంకట గురువయ్య, మాజీ ఎంపీటీసీ జయ రామకృష్ణ యాదవ్, కలవటాల తిమ్మారెడ్డి, ఎం.శివారెడ్డి పాల్గొన్నారు. **ఆళ్లగడ్డ :** పట్టణంలోని, మండలంలోని ఆంజనేయ స్వామి దేవాలయంలో హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. పట్టణంలోనిఆలయంలో ఆంజనేయ స్వామికి ఆళ్లగడ్డ ఎమ్మెల్యే గంగుల నాని ప్రత్యేక పూజలు చేశారు. ఆయన రాకను పురస్కరించుకొని ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అలాగే బిజెపి తాలూకా బాధ్యులు భూమా కిషోర్ రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. **సంజామల :** మండలంలోని ఆయా గ్రామాల్లో హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మహిళలు, పిల్లలు హనుమాన్ జయంతి వేడుకలలో చురుకుగా పాల్గొన్నారు. **శ్రీశైలం :** శ్రీశైలంలోని పాతాళగంగ మెట్ల వద్ద ఉన్న ప్రసన్న ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం కార్యనిర్వహణాధికారి లవన్న తదితరులు పాల్గొన్నారు.



బనగానపల్లె : పూజలు నిర్వహిస్తున్న వైసిపి రాష్ట్ర కార్యదర్శి గుండం శేషి రెడ్డి



బనగానపల్లె : రూరల్ : అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్న కాటసాని ప్రసాద్ రెడ్డి



కొలిమిగుండ్ల : హనుమాన్ జయంతి వేడుకల్లో పాల్గొన్న జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి గుండం శేషి రెడ్డి



ఆళ్లగడ్డ : పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే గంగుల

మెట్ట భూములకు కృష్ణాజలాలు ఇవ్వాలి

ప్రజాశక్తి - నందికొట్కూరు

జూపాడుబంగ్లా మండలంలోని మండ్లం, తంగడంచ, భాస్కరపురం గ్రామాల పరిధిలో ఉన్న 5 వేల ఎకరాల మెట్ట భూములకు కృష్ణా జలాలు తక్షణమే అందించాలని రైతులు డిమాండ్ చేశారు. ఆదివారం మండ్లం గ్రామ రైతు సురేష్ అధ్యక్షతన చేస్తున్న జలదీక్ష ఆదివారం 19 రోజుకి చేరుకుంది. ఈ సందర్భంగా రైతులు సురేష్, శివ ప్రసాద్‌లు మాట్లాడుతూ సాగునీరు అందించేందుకు అధికార యంత్రాంగం చర్యలు తీసుకోవాలని, న్యాయం జరిగేంత వరకు ఉద్యమాన్ని ఆపేది లేదన్నారు. కృష్ణా జలాలు నందికొట్కూరు నియోజకవర్గ రైతాంగం హక్కు అన్నారు. రాష్ట్రంలో అన్ని ప్రాంతాలకు సాగునీరు అందించేందుకు శ్రీశైలం ప్రాజెక్టు నిర్మాణానికి ఈ ప్రాంత రైతాంగం అనేక త్యాగాలు చేశారని, త్యాగం చేసిన వారి నోట్లో మట్టి కొట్టడం పద్ధతి కాదన్నారు. ఈ ప్రాంతం నుండి ఎన్నికైన ప్రజాప్రతినిధులు సాగునీటి విషయంపై నోరు మెదపడం లేదన్నారు. కనీసం ప్రాజెక్టులు, ఎత్తిపోతల పథకాలు తీసుకురావడంలోనూ విఫలం చెందారన్నారు. తక్షణమే జిల్లా కలెక్టర్, సాగునీటి అధికారులు స్పందించి మండ్లం గ్రామ రైతాంగానికి లిఫ్ట్ ఏర్పాటు చేసి సాగునీరు అందించాలని, లేనిపక్షంలో ఉద్యమాన్ని ఉధతం చేస్తామని, చలో కలెక్టరేట్‌కు పిలుపునిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సురేషు, రైతులు అరుణ్, ప్రసాద్, నరసన్న, రవీంద్ర దాసు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రైతులు

రోడ్డు ప్రమాదంలో నలుగురికి గాయాలు

ప్రజాశక్తి - రుద్రవరం

మండలంలోని ఆలమూరు గ్రామ సమీపంలో రెండు మోటార్ సైకిళ్ళు ఢీకొన్న సంఘటనలో ముగ్గురు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు. గ్రామస్తుల వివరాల మేరకు.. ఆళ్లగడ్డ మండలం యాదవాడ గ్రామానికి చెందిన వెంకట రాముడు, ఆదాము మోటార్ సైకిల్‌పై వస్తుండగా నరసాపురం గ్రామానికి చెందిన రామ సుబ్బారెడ్డి మోటార్ సైకిల్‌పై వెళ్తూ ఎదురెదురుగా ఢీకొన్నారు. ఈ ప్రమాదంలో ముగ్గురికి తీవ్రగాయాలయ్యాయి. వీరందరిని ఆళ్లగడ్డలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వీరిలో తీవ్రంగా గాయపడిన రామసుబ్బారెడ్డి, ఆదామును నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అలాగే మండలంలోని హరినగరం గ్రామ సమీపంలో మోటార్ సైకిల్ అదుపు తప్పి కింద పడటంతో ఒకరికి గాయాలయ్యాయి. గోస్పాడు మండలం తేళ్లపురి గ్రామానికి చెందిన నరసింహుడు మోటార్ సైకిల్ పై అహోబిలం వెళ్లి ఇంటికి తిరిగి వెళుతున్న సమయంలో ప్రమాదవశాత్తు కింద పడటంతో అతనికి గాయాలయ్యాయి. 108 వాహనం ద్వారా ఆళ్లగడ్డ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

కుంభాభిషేకం ఏర్పాట్లు పూర్తి చేయండి : ఇఒ

ప్రజాశక్తి - శ్రీశైలం : శ్రీశైల దేవస్థానంలో ఈ నెల 25 నుండి 31వ తేదీ వరకు జరగనున్న కుంభాభిషేకం ఏర్పాట్లను త్వరగా పూర్తి చేయాలని ఇంజనీరింగ్ విభాగాన్ని దేవస్థానం ఇఒ లవన్న ఆదేశించారు. ఆదివారం కుంభాభిషేకం ఏర్పాట్లను ఈవో పరిశీలించారు. ఈ సందర్భంగా ఇఒ మాట్లాడుతూ కుంభాభిషేకం విమాన గోపురాలు, కలశాల కోసం ఆలయ రాజ గోపురాలు, విమాన గోపురాలకు పరంజా ఏర్పాట్లు కొనసాగుతున్నాయని తెలిపారు. ఆలయ ప్రాంగణంలో హోమగుండ నిర్మాణాలు, యాగశాల నిర్మాణాల పనులు కొనసాగుతున్నాయని చెప్పారు. కుంభాభిషేక సమయంలో తగిన విధంగా పుష్పాలంకరణ ఏర్పాట్లు చేపట్టాలని ఉద్యానవన అధికారులను ఆదేశించారు. ఆలయ ప్రాంగణంలో బండపరుపు పనులు త్వరగా చేపట్టి పూర్తి చేయాలని సూచించారు. ఆలయ ప్రాంగణంలో సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలని శ్రీశైల ప్రభ విభాగాన్ని ఆదేశించారు. పరంజాలు దృఢంగా ఉండాలని ఆదేశించారు. ఈ దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామకృష్ణ, డిప్యూటీ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ నరసింహారెడ్డి స్థపతి తదితరులు పాల్గొన్నారు.



పనులను పరిశీలిస్తున ఇఒ

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ప్రజాశక్తి - చాగలమర్రి

చాగలమర్రి పట్టణంలోని ఆర్‌సిఎం ఉన్నత పాఠశాలలో 2003-2004 పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం జరిగింది. కర్నూలు, కడప, అనంతపురం, హైదరాబాదు, చెన్నై, బెంగళూరు తదితర ప్రాంతాల్లో స్థిరపడిన 60 మంది పూర్వ విద్యార్థులు హాజరయ్యారు. 20 సంవత్సరాల తరువాత కలుసుకోవడంతో వారి ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. నాటి జ్ఞాపకాలను, మధుర స్మతులను నెమరువేసుకున్నారు. అనంతరం పూర్వ ప్రధానోపాధ్యాయుడు విజయభాస్కర్ రెడ్డి, అప్పటి ఉపాధ్యాయులైన మౌలాలి, రాజ్ కుమార్, సునీల్, రమేష్, క్రిష్ణయ్య, సిబ్బంది బాలస్వామిలను శాలువ, పూల మాలలతో సన్మానించారు. అనంతరం మృతి చెందిన పూర్వ ఉపాధ్యాయులైన సురేష్ వర్మ, నారాయణమ్మ, చిన్నపురెడ్డి, దస్తగిరిలకు నివాళి అర్పించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పెద్దయ్య, ప్రసన్న కుమార్, రవీంద్ర, టిఎన్ మహబూబ్‌బాష, సురేఖ, నాగమణి, స్వరూప, రఫి, రియాజ్, రమణ, హర్షద్‌లాల్ తదితరులు పాల్గొన్నారు. **రుద్రవరం :** 30 సంవత్సరాల తర్వాత ఆనాటి పూర్వపు విద్యార్థుల కలయిక కన్యకా పరమేశ్వరి ఉన్నత పాఠశాలలో జరిగింది. ఉన్నత పాఠశాలలో 1992-1993 10వ తరగతి చదువుకున్న విద్యార్థుల సమ్మేళనం ఆహ్లాదకరమైన వాతావరణంలో జరిగింది. నాటి ఉపాధ్యాయులు మహబూబ్ బాషా, నాగయ్య ,రుద్రయ్య మాభాష, సుబ్బరాయుడు, సరోజిని ,తిరుపతిరెడ్డి, గంగిరెడ్డి, శ్రీనివాసులు పాల్గొన్నారు. వారిని శాలువ పూలమాలలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో దాదాపు 70 మంది పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు. **ఆళ్లగడ్డ :** నియోజకవర్గంలోని సిరివెళ్ల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హైస్కూల్‌లో 1995 నుంచి 2000 సంవత్సరం వరకు విద్యను అభ్యసించిన పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం జరిగింది. దాదాపు 23 సంవత్సరాల తర్వాతకలుసుకోవడంతో వారి ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. అలనాటి తీపి గుర్తులను, జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. తమ భవిష్యత్తుకు బాటలు వేసిన ఉపాధ్యాయులకు సన్మానం చేశారు. అనంతరం పాఠశాలకు రూ. 35 వేలు విలువ చేసే విద్యుత్ సామాగ్రిని పూర్వ విద్యార్థులు విరాళంగా అందజేశారు. ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఇన్ని సంవత్సరాల తర్వాత గురువులను గుర్తుంచుకొని సన్మానించడం తమకు ఆనందంగా ఉందన్నారు.



చాగలమర్రి : ఉపాధ్యాయులతో పూర్వ విద్యార్థులు



ఆళ్లగడ్డ : శిరివెళ్లలో ఉపాధ్యాయులతో పూర్వ విద్యార్థులు



రుద్రవరం : ఉపాధ్యాయులతో పూర్వ విద్యార్థులు

దేవస్థానానికి రూ. 2 లక్షలు విరాళం

ప్రజాశక్తి - బేతంచర్ల

మండలంలోని ఆర్ఎస్ రంగాపురం గ్రామ పరిధిలో వెలిసిన వైష్ణవ పుణ్యక్షేత్రం మద్దిలేటి లక్ష్మీనరసింహస్వామి ఆలయ పునర్నిర్మాణానికి భక్తులు రూ. 2 లక్షలు విరాళంగా ఆదివారం అందజేశారు. బనగానపల్లెకి చెందిన కుమ్మరి శివయ్య లక్ష్మీదేవి దంపతులు రూ. 1 లక్ష, కొలిమిగుండ్ల మండలం లోకపల్లి జయమ్మ మద్దిలేటి దంపతులు రూ. 1 లక్ష విరాళంగా ఆలయ ఈవో పాండురంగారెడ్డి, చైర్మన్ బి.రామచంద్రుడికి అందజేశారు. ముందుగా దాతలు స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. అనంతరం దాతలకు తీర్థ ప్రసాదాలు ప్రధాన అర్చకులు అందజేశారు.

నేడు స్పందన కార్యక్రమం

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించి వాటిని పరిష్కరించేందుకు నేడు సోమవారం నంద్యాల కలెక్టరేట్‌లోని వైఎస్సార్ సెంటినరీ హాలులో స్పందన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ మనజీర్ జిలానీ సామూన్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి నేడు ఉదయం 9-30 గంటలకు జిల్లాధికారులందరూ హాజరుకావాలని తెలిపారు. అలాగే జిల్లా కేంద్రంతో పాటు మండల, నియోజకవర్గ, డివిజన్ స్థాయిలో కూడా యథాతథంగా స్పందన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

వైసిపి నుండి టిడిపిలో చేరిక

- కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మాజీ మంత్రి భూమా అఖిల ప్రియ

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

ఆళ్లగడ్డ నియోజకవర్గం సిరివెళ్ల మండలం చెన్నూరు గ్రామ పంచాయతీ మజరా ఇసుకపల్లి గ్రామానికి చెందిన వైస్ సర్పంచి మేకల వెంకటేశ్వర్లు, చెన్నూరు గ్రామానికి చెందిన క్రిష్ణమూర్తితో పాటు రెండు గ్రామాలకు సంబంధించి 230 కుటుంబాలు వైసిపిని వీడి టిడిపిలో చేరాయి. పార్టీలో చేరిన వారికి మాజీ మంత్రి భూమా అఖిల ప్రియ టిడిపి కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం మాజీ మంత్రి భూమా అఖిల ప్రియ మాట్లాడుతూ నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర కర్నూలు జిల్లా ముగించుకుని నంద్యాల జిల్లాలో అడుగు పెట్టారని, గ్రామాల్లో ఎక్కడ చూసినా పాదయాత్ర గురించి చర్చలు చేస్తున్నారని తెలిపారు. వైసిపికి ఒకసారి అవకాశం అంటూ ప్రజలు పెద్ద ఎత్తున 151 సీట్లు గెలిపించి అధికారాన్ని చేతిలో పెట్టారు కానీ రాష్ట్రాన్ని, ప్రజల సమస్యలు పట్టించుకోకుండా సిఎం జగన్మోహన్ రెడ్డి గాలికి వదిలేశారన్నారు. వైసిపి ప్రభుత్వం రైతుల సమస్యలను ఏమాత్రం పట్టించుకోవడంలేదన్నారు. ఇటీవల కాలంలో అకాల వర్షం, వడగండ్ల వానతో దెబ్బతిన్న పంటలకు ఏ ఒక్క రైతుకు కూడా నష్టపరిహారం ఈ ప్రభుత్వం అందించలేదని విమర్శించారు. రానున్న రోజుల్లో ప్రజలే ఈ ప్రభుత్వానికి బుద్ధి చెబుతారన్నారు. ఆళ్లగడ్డలో టిడిపి జెండా ఎగరడం ఖాయమన్నారు. కార్యక్రమంలో భార్గవ్ రామ్, శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



టిడిపిలోకి చేరిన వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న మాజీ మంత్రి భూమా అఖిల ప్రియ

ఘనంగా వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ ప్రతిష్ట వేడుకలు

ప్రజాశక్తి - రుద్రవరం + మండలంలోని ముత్తలూరు గ్రామంలో వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయ ప్రతిష్ట వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వీరబ్రహ్మేంద్రస్వామి 8వ తరం వారసులైన వెంకటాద్రి స్వామి, బ్రహ్మంగారి మఠం పీఠాధిపతులు వీర శివకుమార్ స్వామి హాజరయ్యారు. వారిచేతుల మీదుగా గుడి ప్రతిష్ట కార్యక్రమం జరిపించారు. కార్యక్రమంలో భాగంగా ఆళ్లగడ్డ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి, ఆళ్లగడ్డ మార్కెట్ యార్డ్ చైర్మన్ గంధం వీరా రాఘవరెడ్డి పాల్గొని స్వామివారి ఆశీర్వాదాలు పొందారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

నోరు అదుపులో పెట్టుకో లోకేష్..

- ఇక నుండి నీ పేరు లోఫర్ లోకేష్

- చేసిన ఆరోపణలు నిరూపించాలి : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

'నా పేరు చీటింగ్ చక్రపాణి రెడ్డి అయితే... నీపేరు లోఫర్ లోకేష్ అని నేను నీకు నామకరణం చేస్తున్నా.. నీవు ఎక్కడికి వెళ్లినా ఇక నుండి లోఫర్ లోకేష్ అని పిలుస్తారు' అని శ్రీశైలం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి లోకేష్‌పై ఘాటు విమర్శలు చేశారు. యువగళం పాదయాత్రలో ఎమ్మెల్యేపై చేసిన ఆరోపణలపై ఘాటుగా స్పందించారు. ఆదివారం నంద్యాలలోని తన క్యాంపు కార్యాలయంలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తనపై లోకేష్ చేసిన ఆరోపణలను నిరూపించాలని సవాల్ విసిరారు. తాను టిడిపిలో రెండు సార్లు ఎమ్మెల్సీగా, జిల్లా పార్టీ అధ్యక్షుడిగా 6 సంవత్సరాలు పని చేశానని, అప్పుడు తెలియదా చీటింగ్ అని, అధికారంలో ఉండి కూడా ఒక్క సొంత పని చేసుకోలేదన్నారు. 'నేను ఎమ్మెల్సీగా పోటీ చేసినప్పుడు నాకు ఏమైనా డబ్బులు ఇచ్చారా.. పోటీలో నిలబడితే డబ్బులు ఇస్తామన్నారు.. తీరా ఒక్క పైసా ఇవ్వలేదు.. అలాంటిది నన్ను చీటింగ్ ఎమ్మెల్యే అంటారా.. ఎవరో వెధవలు రాసిచ్చిన స్క్రిప్ట్ పెట్టుకొని అనవసరంగా మాట్లాడితే సహించేది లేదు.. నోటికి ఏది వస్తే అది మాట్లాడటం మానుకోకపోతే నాలుక కోస్తా' అంటూ హెచ్చరించారు. 'చంద్రబాబు నీకు సంస్కారం నేర్పలేదా.. చీటింగ్ వంశం మీది.. 6 సంవత్సరాలు మీ స్కూల్‌లోనే చదివాను.. నాకా మీరు చెప్పేది.. మీ చరిత్ర ఏదో నాకు తెలియదా.. లక్షల కోట్లు తిన్నాడని గతంలో వైఎస్ జగన్‌పై తప్పుడు ప్రచారం చేయండని మీ నాయన ఎమ్మెల్యేలకు, ఎమ్మెల్సీలకు చెప్పలేదా.. వైసిపీలో ఉన్న ఎమ్మెల్యేలను తీసుకురావాలని, కొనుగోలు చేయాలని నీ తండ్రి కథలు చెప్పింది వాస్తవం కాదా' అని లోకేష్‌ను ప్రశ్నించారు. అదే పార్టీ నుండి వచ్చాను కదా ఎందుకు విమర్శించడమని ఊరికే ఉంటుంటే అమ్ముడుపోయా వారి మాటలు విని అనవసరంగా విమర్శలు చేయడం మానుకోవాలని హితవు పలికారు. 'వర్ధన్ బ్యాంక్ పెట్టి 100 కోట్లు మోసం చేశానని చెప్పావ్.. నిరూపించు.. రాజకీయ సన్యాసం తీసుకుంటా' అని సవాల్ విసిరారు. మీ హయాంలో కషి బ్యాంక్ లో జరిగిన అవినీతి, తహల్కా కుంభకోణం గురించి కూడా మాట్లాడాలని శిల్పా డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో తన మీద గెలువలేక 18 కోట్లకు అమ్ముడు పోయిన వ్యక్తి బుడ్డా రాజశేఖర్ రెడ్డి మాటలు నమ్మి మాట్లాడటం లోకేష్ అవివేకానికి నిదర్శనమన్నారు. సొంత ఊర్లో వార్డ్ మెంబర్లను కూడా గెలిపించుకోలేని బుడ్డా చెప్పింది విని ఆరోపణలు చేస్తావా అంటూ విరుచుకపడ్డారు. 2024 ఎన్నికల్లో పప్పును ఓడించి తుప్పు వదిలిస్తామని హెచ్చరించారు. సమావేశంలో వైఎస్ఆర్సిపి శ్రీశైలం నియోజకవర్గం సమన్వయకర్త భువనేశ్వర్ రెడ్డి, మహానంది ఎంపిపి, నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి

నకిలీ లీగల్ హెయిర్, డెత్ సర్టిఫికెట్ల ముఠా అరెస్టు

- వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్‌పి రఘువీర్ రెడ్డి

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

విలువైన స్థలాలకు నకిలీ లీగల్ హెయిర్ సర్టిఫికెట్లు, డెత్ సర్టిఫికెట్లను సృష్టించి, అమాయకులకు అమ్మి తప్పుడు రిజిస్ట్రేషన్‌లను చేయించే ముఠా సభ్యులు చవ్వ పవన్, తిరుమలయ్య, మౌలాలి, ఖాశీం, డాక్యుమెంట్ రైటర్‌లు సుమంత్, అస్లామ్, దాదాపీర్, నబీరసూల్‌ను పోలీసులు అరెస్టు చేశారు. మరి కొంత మంది ముఠా సభ్యులు పరారీలో ఉన్నారు. ఆదివారం నంద్యాలలోని జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో జిల్లా ఎస్‌పి కె.రఘువీర్ రెడ్డి వివరాలు వెల్లడించారు. 'మహానంది మండలం సీతారామపురం గ్రామానికి చెందిన సంగా లక్ష్మీకాంత రెడ్డి నంద్యాలలో నివసించే రౌడీ షీటర్లు తిరుమలయ్య, రాగినేని సంజీవ, మౌలాలి, ఖాశీం, చవ్వ పవన్, ఆవుల శ్రీనివాసులు సహకారంతో నంద్యాలలోని ఆర్ఏఆర్ఎస్‌కు దగ్గరలో ఉదయానంద హాస్పిటల్ వెనక వైపున ఉన్న 50 సెంట్ల స్థలంపై కన్నేశాడు. 2020లో నంద్యాలలోని ఆర్ఏఆర్ఎస్‌కు దగ్గరలో ఉదయానంద హాస్పిటల్ వెనక వైపున ఉన్న 50 సెంట్ల స్థలానికి సంబంధించిన 3220/1995 డాక్యుమెంట్‌ను మహేంద్రకర్ వెంకట లక్ష్మీబాయి పేరు మీద ఉందని తెలుసుకొని సర్టిఫైడ్ కాపీని సంగా లక్ష్మీకాంత రెడ్డి తన అనుచరుడైన రాగినేని సంజీవ ద్వారా నంద్యాల సబ్-రిజిస్ట్రార్ నుండి పొందారు. మహేంద్రకర్ వెంకటలక్ష్మి బాయి 2002లో చనిపోయినట్లుగా నకిలీ డెత్ సర్టిఫికెట్‌ను సృష్టించారు. ఆ 50 సెంట్ల స్థలానికి వారసురాలుగా మహేంద్రకర్ వెంకటలక్ష్మి బాయికి కూతురుగా సోడమ్ వెంకట లక్ష్మమ్మ పేరుపై నకిలీ ఫ్యామిలీ సర్టిఫికెట్ సృష్టించారు. ఆమె ద్వారా మొదటగా వారి అనుచరులు చవ్వ పవన్, ఆవుల శ్రీనివాసులు, హుస్సేన్‌ల పేరుపై నంద్యాల రిజిస్టర్ ఆఫీసులో 2020 డిసెంబర్ 18న డాక్యుమెంట్ రైటర్ సుమంత్ సహకారంతో తప్పుడు రిజిస్ట్రేషన్ సృష్టించారు. ఆ తరువాత చవ్వ పవన్, ఆవుల శ్రీనివాసులు వారి పేరు మీద ఉన్న ప్లాట్లను డాక్యుమెంట్ రైటర్ దాదాపీర్ సహకారంతో నంద్యాల టౌన్, చాంద్ బాడకి చెందిన పెరికల కిరణ్ కుమార్‌కు 2021లో తప్పుడు రిజిస్ట్రేషన్ చేయించారు. అయితే సదరు 50 సెంట్ల స్థలంలో గతంలో వేయబడిన 62, 63 నంబర్ ప్లాట్లకు అసలు ఓనర్ రూపనగుడి బాలసుబ్బారెడ్డి కిరణ్ కుమార్‌కు, సోడమ్ వెంకట లక్ష్మమ్మకు, డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్‌కు లీగల్ నోటీసులు పంపాడు. సంగా లక్ష్మీకాంత రెడ్డి తన మోసం బయటపడిందని, తన అనుచరులు చవ్వ పవన్, ఆవుల శ్రీనివాసులుకు సోడమ్ వెంకట లక్ష్మమ్మ ద్వారా చేయించిన రిజిస్టర్‌ను నంద్యాల రిజిస్టర్ ఆఫీస్‌లో 2023 జనవరిలో రద్దు చేసుకున్నారు. తరువాత పెరికల కిరణ్ కుమార్ తను మోసపోయానని తెలుసుకొని ఇచ్చిన రూ.18 లక్షలు తిరిగి ఇవ్వమని చవ్వ పవన్, ఆవుల శ్రీనివాసులను అడిగాడు. పెరికల కిరణ్ కుమార్‌ను తిరుమలయ్య, రాగినేని సంజీవల చేత చంపుతామని బెదిరించారు. వారికి భయపడి గత నెల ఏప్రిల్ 24న నంద్యాల తాలూకా పోలీస్ స్టేషన్‌లో బాధితుడు ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదు మేరకు నమోదు చేసిన ఈ కేసులో ముద్దాయిలు చవ్వ పవన్, తిరుమలయ్య, మౌలాలి, ఖాసిం, డాక్యుమెంట్ రైటర్లు సుమంత్, అస్లామ్, దాదాపీర్, నబీరసూల్‌లను దర్యాప్తు అధికారి నంద్యాల ఎస్‌డిపిఒ నంద్యాల టౌన్ రైతునగరం ఏరియా వసంత నగర్ వెంచర్-2లో ఆదివారం ఉదయం 10.30 గంటలకు అరెస్టు చేశారు. వారి నుండి కొన్ని డాక్యుమెంట్ పత్రాలు, ప్రభుత్వ అధికారుల, కార్యాలయాల నకిలీ సీల్లు, ఒక చెక్‌ను స్వాధీనం చేసుకున్నారు' అని ఎస్‌పి తెలిపారు. ఈ నేరంతో సంబంధం ఉన్న మరి కొంత మంది పరారీలో ఉన్నారని, వారిని పట్టుకొనేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. విలేకరుల సమావేశంలో నంద్యాల డిఎస్పి సి.మహేశ్వర్ రెడ్డి, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

ఘనంగా మారెమ్మ జాతర

- పాల్గొన్న ప్రముఖులు

ప్రజాశక్తి - కొలిమిగుండ్ల

కొలిమిగుండ్ల మండలం కోటపాడు గ్రామంలో మారెమ్మ జాతర ఉత్సవాలు ఆదివారం ఘనంగా జరిగాయి. టిడిపి నాయకుల పిలుపు మేరకు బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బిసి జనార్ధన్ రెడ్డి సతీమణి బీసీ ఇందిరా రెడ్డి మారెమ్మ జాతరలో పాల్గొని అమ్మవారికి పూజలు చేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు ఎం.శివరామిరెడ్డి, కెపి వెంకటేశ్వర్లు యాదవ్, కల్లూరి సూరి, ఎం.శివారెడ్డి, మంచాల మద్దిలేటి రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



జాతరలో పాల్గొన్న బిసి ఇందిరా

మారెమ్మ జాతరకు హాజరైన కాటసాని ఓబుల్ రెడ్డి

మారెమ్మ జాతరకు వైసిపి నాయకుల పిలుపు మేరకు బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి తనయుడు, వైసిపి యువ నాయకుడు కాటసాని ఓబుల్ రెడ్డి హాజరయ్యారు. ఆయనకు గ్రామ నాయకుల పూలమాలతో ఘన స్వాగతం పలికారు. మారెమ్మ అమ్మ వారికి ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు చిన్నబాబు, కొలిమిగుండ్ల మండల సచివాలయాల కన్వీనర్ మొలక రాజారెడ్డి, కోటపాడు ఈశ్వర్ రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.



జాతరలో పాల్గొన్న కాటసాని ఓబుల్ రెడ్డి